నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 11 సెప్టెంబర్ 2025 13 పేజీలు


### ఇసుక దోపిడీని అరికట్టేందుకే
# ఇసుక బజార్
### - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఇసుక దోపిడీని అరికట్టేందుకే ఇసుక బజార్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వాణినగర్ లో ప్రభుత్వ ఖానిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతుందని అందుకు గాను సాండ్ బజార్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సాండ్ బజార్‌ల ద్వారా ప్రజలకు తేలికగా ఇసుక లభిస్తుందని, స్టాక్ పాయింట్ల వద్ద 800 చెల్లిస్తే ఇసుక ఇంటికే వస్తుందని తెలిపారు. అదే విధంగా ఇసుక దోపిడీని, దళారీ వ్యవస్థను అరికట్టేందుకు సాండ్ బజార్ లు దోహదపడుతాయని తెలిపారు. స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక తరలించడానికి లారీలు అందుబాటులో ఉంటాయని, ఇవి 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకుంటున్న లబ్దిదారులకు ఇసుక కొరత లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసు కుంటుందని అన్నారు. ఇదివరకే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాండ్ బజార్‌లు ఏర్పాటు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అవి ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉన్నాయని అన్నారు. కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల ప్రాంతం వారు సాండ్ బజార్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో కోరుట్ల, కథలాపూర్, ఇబ్రహీంపట్నం ఏరియాలో మాత్రమే ఇసుక రీచ్ లు ఉన్నందున జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గ (మిగతా 2లో)





### లొట్టపీసు కేసులు అయితే
# కేటీఆర్‌కు భయమెందుకు?
### - రాష్ట్ర కార్మిక ఉపాధి, శిక్షణ, కర్మగారములు,గనుల భూగర్భ జలవనరుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి
### - కాళేశ్వరం ప్రాజెక్టుతో కమిషన్లు దోచుకున్న కెసిఆర్ కుటుంబం
### - కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇల్లు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

కేటీఆర్ అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న కేసులు లొట్టపీసు కేసులు అయితే ఆయనకు భయమెందుకు అని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగారములు, గనుల,భూగర్భ జలవనరుల శాఖామంత్రి గడ్డం వివేక్ ప్రశ్నించారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన సకల జనుల సన్మాన కార్యక్రమానికి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతో కెసిఆర్ కుటుంబం కమిషన్లు దోచుకున్నారని దుయ్యబట్టారు. ప్రాణహిత చేవెళ్ల స్కీం లో డ్రింకింగ్ వాటర్ కోసం గత కాంగ్రెస్ హయాం లోనే 11 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని, ఇంకా 24 వేల కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్టులన్ని పూర్తి అయ్యేవని (మిగతా 2లో)

### లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసుల
# పరిష్కారానికి కృషి చేయాలి
### - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం బుధవారం పోలీస్ స్టేషన్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబర్ 13న జరగబోయే లోక్ అదాలత్‌లో రాజీ కుదిరే పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు (మిగతా 2లో)

### చాకలి ఐలమ్మ ఆశయాలను
# ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ బుధవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీరనారి (మిగతా 2లో)



### అన్ని రంగాల్లో వేములవాడను
# అభివృద్ధి పథంలో తీసుకెళ్తాం
### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
### - 14,21,28 వార్డుల్లో పలు కుల సంఘ భవనాలకు ప్రొసిడింగ్‌లు

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో 14,21,28 వార్డుల్లో పలు కుల సంఘ భవనాల నిర్మాణనికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ వేములవాడ పట్టణ పరిధిలో 43 కుల సంఘాలకు 2 కోటి 50 లక్షల నిధులు మాంజరు చేసి మంజూరు పత్రలను వారికి అందజేసాం అన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం..అని, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం,500 సిలిండర్, ఆరోగ్య శ్రీ 10 లక్షలు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ సన్నం బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని కేవలం రంగురంగుల బ్రోచర్లలో వీడియోలలో చూపెట్టారని, కానీ ప్రజా (మిగతా 2లో)



# ఇసుక దోపిడీని అరికట్టేందుకే ఇసుక బజార్

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రజలకు ఇసుక కొనుగోలు చేయడం భారంగా మారిందని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం తెలంగాణ ఖనిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో ముదున్నర ఎకరాల్లో ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. స్వంత అవసరలకు ఇసుక ఉపయోగించుకునే వినియోగదారులు స్థానిక ఎమ్మార్వో వద్ద రూ.800 చాలాన రూపంలో చెల్లించి ఇసుక పొందాలని తెలిపారు. రవాణా వాహనాలకు, కూలీలకు అదనపు రూపాయలు వినియోగదారులే చెల్లించాలని తెలిపారు.త్వరలో వెల్గటూర్ మండలంలో ఇసుక బజార్ ఏర్పాటుకు పరిశీలన చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మాత్రం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఉచితంగా ఇసుక లభిస్తుందని తెలిపారు.అనుమతులు లేని ఇసుక అక్రమ రవాణపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, టిజిఎండిసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ బిఎస్. లత, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, ప్రాజెక్ట్ అధికారి వినయ్, సంబందిత అధికారులుపాల్గొన్నారు.

# లొట్టపీసు కేసులు అయితే కేటీఆర్‌కు భయమెందుకు?

**(మొదటి పేజీ తరువాయి)**

అన్నారు. కేవలం 20 టిఎంసి నీళ్లు హైదరాబాద్ నగరానికి అవసరం కాగా కెసిఆర్ ఫామ్ హౌస్ కి, గుండ్ల పోచమ్మకి నీళ్ల తీసుకపోవడానికి కోసమే 50 టీఎంసీ ల మల్లన్న సాగర్ ప్రాజెక్టు ని కట్టారని ఆరోపించారు. సిరిసిల్ల లో జౌళి శాఖ కార్మికులను న్యాయం చేస్తానని,అండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు.సిరిసిల్ల లో ఇసుక మాఫియాతో దళితులు చనిపోయారని, అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. గత కాంగ్రెస్ లో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని,మళ్ళీ కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్ళు నిరుపేదలకు అందడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు అందజేశామన్నారు. కల్యాణలక్ష్మి కుటుంబ పదేళ్ల పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేశారని ఆరోపించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను అడ్వాన్స్ టెక్నాలజీ తో ఏర్పాటు చేస్తున్నామ న్నారు. వచ్చే రెండేళ్లలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ కనీసం అవగాహన లేకుండా ప్రజలను మభ్య పెట్టేందుకు మాట్లాడుతున్నారని,కెసిఆర్ హయాంలో అవినీతి అంటే వారి కుటుంబ సభ్యులే అని విమర్శించారు. అంతకుముందు సిరిసిల్ల చేరుకున్న మంత్రికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి , చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి సిరిసిల్ల పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్?చార్జ్ కే కే మహేందర్ రెడ్డి,మాలమహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ,కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు చొప్పదండి ప్రకాష్?, నాయకులు ఆకునూరి బాల్రాజ్,కత్తెర దేవదాస్,సిరిగిరి రమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటికీ స్ఫూర్తిదాయకం

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటికీ స్ఫూర్తిదాయకమని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ రోడ్డు చౌరస్తాలో గల ఐలమ్మ విగ్రహానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటిన సాహస వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అనగారిన వర్గాల హక్కుల సాధన కోసం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ఒక నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, రజక సంక్షేమ సంఘాల నాయకులు కొత్తకొండ రాజయ్య, రాచకొండ నరేష్, కొత్తకొండ శ్రీనివాస్, పూసాల శ్రీకాంత్, పున్నం శ్రీనివాస్, రామడుగు సంపత్, పూసాల సంపత్, జంగాలపల్లి శంకర్, గూడ లక్ష్మి, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయండి

## - ఎమ్మెల్సీ , సేవా పక్వాడ కన్వీనర్ మల్క కొమురయ్య

**సూర్య తిమ్మాపూర్**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి తలపెట్టిన సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని , అలాగే 17 సెప్టెంబర్ న తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోదీ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ , సేవా పక్వాడ రాష్ట్ర కన్వీనర్ మల్క కొమురయ్య గారు పిలుపునిచ్చారు. బుధవారం రోజున అలుగునూర్ లోని శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో సేవా పక్షం జిల్లా కార్యశాల జరిగింది. ఇట్టి కార్యశాల సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్కా కొమురయ్య హాజరై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశనం చేశారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా సేవా పక్వాడ కన్వీనర్ , ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి లు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు వివరించారు. 17న జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలో రక్తదాన శిబిరాలను నిర్వహించాలన్నారు.18న స్వచ్ఛభారత్




కార్యక్రమం, ఆత్మనిర్భర భారత్ , వికసిత్ భారత్ అంశాలపై మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయిలో ప్రోగ్రాములు, చిత్రలేఖనం లాంటి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. 21న యువ మోర్చా ఆధ్వర్యంలో నమో మారథన్ ను చేపట్టి , యువత విద్యార్థులను ఈ ప్రోగ్రాంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. 25న దీన్ దయాళ్‌జికి నివాళులు అర్పించడం, బూత్ స్థాయిలో మొక్కలు నాటడం , జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం, డాక్యుమెంటరీ ప్రదర్శన, ఖాదీ స్టాల్ సందర్శన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 27 న అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలలో దివ్యాంగులకు సన్మానం, ఉపకరణాలు పంపిణీ చేపట్టాలని తెలిపారు. 2న మహాత్మా గాంధీకి , లాల్ బహదూర్ శాస్త్రి లకు నివాళులు, పుష్పాంజలి అర్పించాలని, అదే రోజున ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ex ఎమ్మెల్యే బొడిగె శోబాక్క మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ ex మెయర్స్ సునీల్ రావు d శంకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల రమేష్ వసాల రమేష్ కన్నెబోయిన ఒదెలు బీజేపీ జిల్లా ప్రధానకర్యదర్శి మాడ వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవరెడ్డి సేవా పక్షం జిల్లా కో కన్వీనర్ దుర్శెట్టి సంపత్ గుర్రాల నిర్మల దేవి జిల్లా అధికార ప్రతినిధులు బోంతల కళ్యాణ్ చంద్ర అలివేలు సమ్మిరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు దండు కొమురయ్య బిజేపీ జిల్లా పదాది కారులు మండల పట్టణ. జోన్ .అధ్యక్షులు జెడ్పీటీసీ ప్రబరీలు సేవా పక్షం మండల కన్వీనర్లు కో కన్వీనర్ పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో వేములవాడను అభివృద్ధి పథంలో తీసుకెళ్తాం

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రభుత్వం అభివృద్ధిని క్షేత్రస్థాయిలో చేసి చూపెడుతుందన్నారు.ఇప్పటికే వేములవాడ దేవాలయ అభివృద్ధి, రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం అయ్యాయని,గతంలో మీరు మూడవ బ్రిడ్జి లేకున్నా ఉన్నట్లు చూపెట్టారన్నారు.నేడు మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభం అయ్యాయని మూలవాగులో, గుడి చెరువులో మురికి నీరు కలవకుండ చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.ప్రజలు కోరుకున్న పనులు,గత ప్రభుత్వం చేయలేని పనులు చేస్తున్నాం అని, కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఒకరిద్దరికి నష్టం వాటిల్లుతుందన్నారు.ఆ నిర్ణయం వల్ల వేలాది మందికి లబ్ధి చేకూరుతుంది వారి త్యాగం మరువలేనిది అన్నారు.వారిని తప్పకుండా ప్రభుత్వం తరపున ఆదుకుంటాం అని ఇబ్బందులు ఎదురైన రోడ్డు వెడల్పు ప్రారంభించాం అని ఇటీవలే 6 కోట్లతో శంకుస్థాపన చేయడం జరిగిందని రానున్న మూడు మాసాల్లో రోడ్డు నిర్మాణం పూర్తవుతుంద న్నారు.అభివృద్ధి కళ్ళకు కనిపిస్తున్న కొందరు అప్పుడప్పుడు వచ్చి ఏం చేస్తున్నారు అంటున్నారుఅని మీ కంటికి ఇన్ని చేస్తున్న అభివృద్ధి కనిపిస్తలేదా ఒకసారి చూడాలి అని తెలిపారు.గత ప్రభుత్వ 10 సంవత్సరాల పాలనలో మూడో బ్రిడ్జి నిర్మాణం చేయలేకపోయారని,కనీసం భూసేకరణ చేపట్టకుండా కాలయాపన చేశారన్నారు.రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేములవాడ పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తాం అని స్పష్టం చేశారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని చూపిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సైబర్ నేరాల కేసుల్లో తస్కరించబడిన సొమ్మును బాధితులకు కోర్టుల ద్వారా త్వరగా అందించేలా కృషి చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ శ్రీనివాస్ జీతో పాటు అన్ని స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు పాల్గొన్నారు.

# ఘనంగా ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు

## - నివాళులు అర్పించిన మాజీ మేయర్ సునీల్ రావు

**సూర్య కరీంనగర్**



భూ పెత్తందారులు, నైజాముల అరచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అని బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని ప్రతిమ జంక్షన్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి మాజీ మేయర్ సునీల్ రావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ... తొలి భూ పోరాటానికి, సామాజిక అధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి అన్నారు. ఐలమ్మ వీరత్వాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసోవాలని అన్నారు. భావి తరానికి ఐలమ్మ చూపిన తెగువ స్ఫూర్తి దాయకం అని... ఇలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసోవాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ ఉద్యమ పోరాట యోధుల వర్ధంతి జయంతి లను జరుపుకుంటూ... వారి స్మరించుకోవాలని పిలుపు నిచ్చారు. చాకలి ఐలమ్మ లాంటి యోధురాలిని యువత ఆదర్శంగా తీసోవాలని అన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల




# ధైర్య సాహసాలకు మారు పేరు చాకలి ఐలమ్మ

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



ధైర్యసాహసాలకు మారు పేరు చాకలి ఐలమ్మ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమనికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై వారి చిత్రాపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక న్యాయం కోసం పోరాడిన అగ్రగామి మహిళా యోధురాలని, ఆమె ధైర్యసాహసాలు నేటి తరానికి ప్రేరణనిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ తరం యువత వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకపోవలని సూచించారు. ఐలమ్మ చూపిన మార్గంలోనే సమాజం ముందుకు సాగాలంటూ తెలిపారు. వారి చేసిన పోరాటాలు గౌరవించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కోటి మహిళ కళాశాలకు వారి పెరు పెట్టి గౌరవించి, వారి కుటుంబ సభ్యులకు రాజకీయంగా గుర్తింపు ఇచ్చిందని పేర్కొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**సూర్య చందుర్తి**



చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల రజక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు సుద్దాల నరసయ్య మరియు కోశాధికారి కొడగంటి గంగాధర్, చందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి మల్లయ్య, మరియు చందుర్తి గ్రామ శాఖ రజక సంఘం సభ్యులు, యువకులు, చందుర్తి తాజా మాజీ నాయ కులు పులి సత్యం, తిప్పని శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్, గొట్టే ప్రభాకర్, బత్తుల కమలాకర్, చిర్రం తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన దూస రాకేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.బుధవారం రోజున 36 అవార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,ఆకుల సత్య నారాయణ,కొక్కుల నర్సయ్య,అడిగోప్పుల దేవదాస్,దూస ఎల్లప్ప, జగిత్యాల మల్లేశం, సిరిగిరి శేఖర్, గాజెంగి అశోక్, శివరాత్రి రమేష్,గోక లక్ష్మిరాజం, గుంటుక మునేశ్వర్, గోక సురేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి

**- మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్**

**సూర్య,ఇల్లంతకుంట**

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిధాయకం అని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్బంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి,ప్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి,ఏఎంసి మాజీ చైర్మన్ వేణు రావు, ఆర్ ఎస్ ఎస్ మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి,కో అప్షన్ మాజీ సభ్యులు ఎండి సలీం, ఏఎంసి మాజీ డైరెక్టర్ చిలవేరు సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు కెవిఎన్ రెడ్డి,ఎండి సాదుల్, యూత్ నాయకులు దమ్మని మధు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



## మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లచ్చులగారి శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. మోకు దెబ్బ రాష్ట్ర గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ బుధవారం నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లాలో గౌడ హక్కులకై సమస్యలకై నిరంతరం పోరాడుతానని గౌడ కులస్తుల ఐక్యత కోసం కృషి చేస్తానని అన్నారు. జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అడవి పదిర గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం అడవి పదర గ్రామంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్ డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ అభినయ్ హాస్పిటల్ యజమాన్యంతో బుధవారం అడవి పదిర గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉచితంగా పిల్లలకు పెద్దలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశాం అవసరమైన వారికి బ్లడ్ టెస్ట్ యూరిన్ టెస్ట్ చేయడం జరిగింది అలాగే కంటితో బాధపడుతున్న వారికి తగు మందులు తగు జాగ్రత్తలు సూచించారు. వైరల్ ఫీవర్ వచ్చినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కంటి పరీక్షలు కూడా చేయడం జరుగుతుంది మోతి బిందువులు ఉన్నవారికి మానేరు స్వచ్ఛంద సంస్థ అశ్విని హాస్పిటల్ డిస్టిక్ బ్లైండ్నెస్ స్కీం ద్వారా ఉచిత మోతి బిందువులు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో 100కు పైచిలుకు గ్రామ ప్రజలు వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజు భాస్కర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, డాక్టర్ అభినయ్,కిడ్నీ సంబంధిత డాక్టర్ నాగరాజు, పిల్లల డాక్టర్ సురేంద్రబాబు, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయి సుప్రియ, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ చైతన్య శ్రీ, వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చెరువులో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

**సూర్య గంభీరావుపేట**

అనారోగ్యంతో బాధపడుతున్న వృద్దురాలు మనస్థాపం చెంది చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మారవేణి మల్లవ్వ (68) గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతొంది. మంగళవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో నమాజ్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికగా నమాజ్ చెరువులో తేలి ఆడుతున్న మృతదేహాన్ని గమనించి మల్లవ్వదిగా గుర్తించి కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తన తల్లి మరణంపై ఎలాంటి అనుమానం లేదని మృతురాలి కొడుకు మారబోయిన సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అనిల్ అన్నారు.

## ప్రభుత్వ విప్ 'ఆది' కృషితో మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభం

**- కోసాగుతున్న బ్రిడ్జి వద్ద భూమి చదును చేసే ప్రక్రియ**

**- పట్టణ ప్రజలు హర్షం**

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ వద్ద గల మూలవాగుపై మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యాయి.బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా మొదటగా పిల్లర్ల వద్ద జెసిబిలతో భూమిని చదును చేసే ప్రక్రియ కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో పనులు ప్రారంభం కావడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా సీనియర్ జడ్జి పి. నీరజ**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈ నెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ స్టేషన్స్ జడ్జి కం చైర్పర్సన్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ పి నీరజ తెలిపారు.బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం సంవత్సరంలో మూడుసార్లు అనగా ప్రతి నాలుగు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ నెల 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇందులో రాజీమార్గమే రాజ మార్గమని రాజీ పడదగిన కేసులలో కక్షిదారులు రాజీ చేసుకుని తమ సమయాన్ని ఆదా చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.కాంపౌండబుల్ క్రిమినల్ సివిల్ కేసులలో రాజీ పడదగిన వాటికి సంబంధించి రాజీ కుదుర్చు కోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి రాధికా జశ్వాన్, లోకదాలకు సభ్యుడు చింతజు భాస్కర్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణాలకు భూమి పూజ

**సూర్య తంగళ్లపల్లి**




తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి, బద్దనపల్లి గ్రామాలలో నూతన అంగన్వాడి కేంద్రాలకు భూమిపూజా చేసినా కాంగ్రెస్ నాయకులు.ఈ భవనాలు ఒక్కటిగా సుమారు 12 లక్షలరూపాయలు మంజూరు అయినవి.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీవైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, డైరెక్టర్లు బాలు, పరుశురాం, అంగన్వాడీ సూపర్ వైసర్ సుష్మిత, మండల ఏ ఈ మహేష్,మండల విద్యాధికారి రాజు,నాయకులు లింగాల భూపతి, శ్రీకాంత్ గౌడ్,సుద్దాల శ్రీనివాస్,కళ్లెం మధు,ఎగుర్ల ప్రశాంత్,గుగ్గిళ్ళ అభి,ప్రశాంత్ ,మల్లేష్,ఎల్లయ్య మరియు గ్రామ అధికారులు,అంగన్వాడీ సిబ్బంది, గ్రామల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ తుది ప్రతిని నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించినారు

**- ఎంపీడీవో భీమ జయశీల**

**సూర్య బోయినపల్లి**



స్థానిక సంస్థలు 2వ సాధారణ ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ భాగంగా బుధవారం బోయినపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి జయశీల మండల పరిధిలో (11) ఎంపీటీసీ, జడ్పిటిసి నియోజక వర్గాల వారిగా ఓటర్ లిస్టులను ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పుల తరువాత తుది ప్రతిని పోలింగ్ స్టేషన్ల వివరముల నోటీస్ బోర్డుపై ప్రదర్శించినారు. ఎంపీఓ శ్రీధర్, సిబ్బంది శ్రీనివాస్ తదితరులున్నారు.

# అందరి సంక్షేమం కోసం కృషి చేయడమే నా ధ్యేయం

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

సూర్య రాయికల్

కుల మతాలకు అతీతంగా అందరి సంక్షేమం కోసం కృషి చేయడమే నా ధ్యేయం అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం లోని వీరాపూర్,వడ్డెర కాలనీ గ్రామాల్లో ఒక్కో అంగన్వాడి భవన నిర్మాణానికి 12 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసి,నిర్మాణానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ బుధవారం శంకు స్థాపన చేసారు.అలాగే రాయికల్ పట్టణ గుడేటి రెడ్డి సంఘంలో రాయికల్ పట్టణ,మండలానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 12 లక్షల రూపాయల విలువగల చెక్కులను,56 మంది ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 56 లక్షల 6వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల సౌకర్యం కోసం అంగన్ వాడి భవనం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని,పిల్లల చదువుకు పునాది అంగన్వాడి విద్య అన్నారు.రాష్ట్రంలో అత్యధిక పల్లె దవాఖానలు జగిత్యాలకు మంజూరు అయ్యాయనీ,



రాష్ట్రంలో ప్రతి 12 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయులు ఉన్నారన్నారు.త్వరలోనే వీరాపూర్ రామాజీపేట రహదారి పూర్తి చేస్తాం అన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, రాయికల్ మండలంలో చెక్ డ్యాంల నిర్మాణంతో సాగు చేసే ఆయకట్టు పెరిగిందన్నారు.ప్రతి గ్రామంలో కోటికి పైగా నిధులు మంజూరు చేయటం జరిగిందనీ, సీఎం సహాయనిది,కళ్యాణ లక్ష్మీ పథకం అమలుతో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగం అన్నారు.రాయికల్ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని,అన్ని కుల సంఘాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు.జిఎంఆర్ ట్రస్ట్ అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందనీ,తద్వారా చాలా మంది స్థానిక యువతకు ఉద్యోగాలు సాధనకు ఉపయోగంగా ఉంటుందని అన్నారు.

ప్రజలు అసత్య ప్రచారం నమ్మవద్దనీ అన్నారు. 19వ తేదీ గుడేటి రెడ్డి సంఘంలో క్యాన్సర్ వ్యాధి ఉచిత స్క్రీనింగ్ పరీక్ష ఉంటుందనీ, అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి,సిడి పిఓ మమత, తహసిల్దార్ నాగార్జున,ఎంపీవో సుష్మ, ఏ.ఈ.ప్రసాద్,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి, పాక్స్ చైర్మన్ లు ధీటి రాజిరెడ్డి,ఏనుగు మల్లారెడ్డి,నాయకులు అచ్యుత రావు,కోల శ్రీనివాస్,రవీందర్ రావు,పడిగేల రవీందర్ రెడ్డి, అనుపురం శ్రీనివాస్,మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్,ముఖీద్, మల్లయ్యా, కిషన్ రావు, రామ స్వామి,మన్నెగుండ్ల నర్సయ్య, మహబూబ్, స్వామి రెడ్డి,అంజన్న,శ్రీనివాస్,రాజేశం,పోచయ్య, సాయగౌడ్,మల్లేశం,ప్రవీణ్, గోపి,రవి, నాయకులు, ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాలలో పోరాట ధైర్యం నింపిన ఐలమ్మ

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

సూర్య మెట్‌పల్లి



అణగారిన వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో జీవించేందుకు భూస్వాముల ఆగడాలపై పోరాటం చేసేందుకు వారిలో ధైర్యం నింపి తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని ఆమె నేటి తరానికి ఆదర్శవంతురాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి, మండలంలోని బండాలింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండలింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూస్వాముల ఆగడాలను ఎదిరించి సాయిధ పోరాటాన్ని నడిపి అందరూ సమానమే అని సమానత్వాన్ని చాటి చెప్పి ఒక మహిళగా పోరాట యోధురాలుగా చరిత్రలో నిలిచిందని, ఆమెను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, రజకులు తదితరులు ఉన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి కోసం గోదాంలను పరిశీలించిన డిఆర్డివో

సూర్య జగిత్యాల ప్రతినిధి

మహిళా సంఘాల సభ్యులకు పంపిణి చేసే చీరలకు సంబంధంచి నిలువ చేయడానికి అనువైన గోదాం పాయింట్‌లను జిల్లా గ్రామీణ భివృద్ధి శాఖ అధికారి యం.రఘువరన్ బుధవారం పరిశీలించడం జరిగింది. జగిత్యాల జిల్లా కేంద్రంలో నాక్ కేంద్రం, మెప్మా సమావేశ మందిరం, కోరుట్లలో స్త్రీ శక్తి భవనం, మెప్మా సమావేశ మందిరంని అయన సెర్ప్ ఎపిడీ సునీతతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతు జిల్లాలో ఐదు చోట్ల స్టోరేజి పాయింట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో రూరల్ మున్సిపాలిటీ పరిధిలో గల 20886 స్వశక్తి సంఘాలలో 239950 మంది మహిళా స్వశక్తి సభ్యులకు చీరలు ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ద్వారా అందజేయడం జరుగుతుందని అన్నారు.మెప్మా ఏ.ఓ. శ్రీనివాస్, జిల్లా సెర్ప్ డి.పి.యంలు రమేష్, నారాయణ, నాగేశ్వరావు, ఏపీఎంలు గంగాధర్, దేవ రాజ్, సమత, టి.యం.సిలు రజిత, రాము, సిబ్బంది గంగారాం, కృష్ణ మోహన్, సురేందర్ తదితరులు ఉన్నారు.



## లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

**- రాజీ మార్గమే... రాజ మార్గం... - ఎస్ఐ కె. రాజు**

సూర్య మల్లాపూర్



లోక్ అదాలత్‌తో కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని ఎస్ఐ కె. రాజు అన్నారు. వివాదాలు పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని రాజీ పడితె సమస్య సద్దుమణుగుతుందని సమయం, డబ్బు ఆదా అవుతుంది రాజీ మార్గమే రాజమార్గమని రాజీ పడితే ఇద్దరు గెలుస్తారని అన్నారు. సెప్టెంబర్ 13న మెగా లోక్ అదాలత్ జరగనున్నట్లు రాజీపడదగిన కేసులను కక్షిదారులు వెంటనే పరిష్కరించుకోవాలని తెలిపారు.

## ఉత్సాహంగా సాగుతున్న ఎస్జీఎఫ్ ఆటల పోటీలు

సూర్య జగిత్యాల టౌన్



జగిత్యాల అర్బన్ మండల ఎస్జిఎఫ్ ఆటల పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం బాలుర 14, 17 కబడ్డీ కోకో వాలీబాల్ సెలక్షన్స్ వివేకానంద స్టేడియంలో నిర్వహించడం జరిగింది.ఇందులో పట్టణంలోని 35 పాఠశాలల నుండి దాదాపుగా 1200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారి ప్రతిభను కనబరిచి మండల స్థాయికి ఎంపికయ్యారు. మండల విద్యాధికారి చంద్రకళ ఉదయం ఆటను ప్రారంభించి శుభాశీస్సులు తెలియజేశారు. ఇట్టి పోటీలలో పట్టణంలోని మండల కన్వీనర్ శ్రీనివాస్, రాధిక, పరమేష్, యమునా, రియాజ్, అజీజ్, శ్రీరామ్, సామంత్, విజ్ఞాన్, ఇతర పాఠశాలల పీడీలు పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్వోసీలు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

సూర్య జగిత్యాల



వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ 3.25 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిలను అందించారు.జగిత్యాల పట్టణం చింతకుంట వాడకు చెందిన నక్క సుజాత కంటి సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆర్థికంగా చికిత్స చేసుకునే స్తోమత లేకపోవడంతో స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ బాలే శంకర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి సుజాత విషయాన్ని తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం 2.50 లక్షల రూపాయల ఎల్వోసీనీ సుజాత కుటుంబ సభ్యులకు అందజేశారు. జగిత్యాల పట్టణ అరవింద్ నగర్‌కి చెందిన శివరాత్రి రామ్ చరణ్ కుడి చేతి శస్త్ర చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 75000 వేల రూపాయల ఎల్వోసి అందించారు. ఆర్థిక సాయం మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకి బాధితులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టపగలే నగల అపహరణ


సూర్య జగిత్యాల అర్బన్



జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో బుధవారం పట్టపగలే చోరీ జరిగింది. గొల్లపెల్లి లింగయ్య (కుంటి) తన అమ్మ మెడలో నుండి రెండు తులాల బంగారం నగలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకు వెళ్ళినట్లు జగిత్యాల రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. ఒక యువకుడు వాహనంపై కూర్చొని ఉండగా మరో యువకుడు వృద్ధురాలతో వద్దకు వెళ్లి ఆమెతో మాటలు కలిపి మెడలో ఉన్న నగలను ఎత్తుకుపోయాడు. అయితే ఇదంతా కూడా సమీపంలో ఉన్న సీసీ కెమెరాలు నిక్షిప్తమైంది.సదరు యువకులను గుర్తించిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జగిత్యాల రూరల్ ఎస్సై 8712656822, జగిత్యాల రూరల్ పిసి 8712524499లకు సమాచారం ఇవ్వాలని వెల్లడించారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళి...

సూర్య మెట్‌పల్లి



చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని పాత బస్టాండ్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా, యూత్ కాంగ్రెస్ నాయకులు కోరే రాజ్ కుమార్, కోట మహేష్, రాకేష్‌లు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

సూర్య మెట్‌పల్లి



పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. బుధవారం పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెట్‌పల్లి పట్టణ, మండలాల కు చెందిన లబ్ధిదారులకు మంజూరైనా చెక్కులను ఆయన పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం,మండలంకు చెందిన 19 మందికి 7.33 లక్షలు విలువ గల చెక్కులను పంపిణి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం,మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు నూతులు రవీందర్ రెడ్డి, జాఖీర్, లింగారెడ్డి, మహేందర్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి రెస్క్యూలో సింగరేణి ప్రతిభ చాటాలి

## - అట్టహాసంగా 54వ జోనల్ స్థాయి పోటీలు ప్రారంభం

## - డైరెక్టర్లు సావర్కర్, కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**

జాతీయ స్థాయి రెస్క్యూ పోటీలలో సింగరేణి ప్రతిభ చాటాలని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ రీజియన్-1 సౌత్ సెంట్రల్ జోన్ (హైదరాబాద్) ఉమేష్ ఏం.సావర్కర్, డైరెక్టర్(పి అండ్ పి) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆర్జీ-2 రెస్క్యూ స్టేషన్‌లో 54వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలను వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ముందుగా మైన్స్ రెస్క్యూ జెండాను ఆవిష్కరించి, రెస్క్యూ సభ్యులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పోటీలకు సంబందించిన డ్రా తీసి, పోటీలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.పోటీలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన సభ్యులను ఎంపిక చేసి నాగ్‌పూర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా టీం సభ్యులు తమ యొక్క ప్రతిభను కనబరచాలని, ఈ పోటీలలో మొట్టమొదటి సరిగా మహిళా టీములు పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీలకు కిషోర్ కుమార్ (డిడిఏంఎస్ మైనింగ్), దిలీప్ కుమార్ (డిడిఏంఎస్ మెకానికల్) షేక్ నాగుల్ మీరా (డిడిఏంఎస్ ఎలక్ట్రికల్),సనత్ కుమార్ (డిడిఏంఎస్ మైనింగ్), కే.ప్రేమ్ కుమార్ (డిడిఏంఎస్ మైనింగ్), కమలేశ్ కుమార్ వర్మ (డిడిఏంఎస్ మైనింగ్), కోమల్ చౌదరి (డిడిఏంఎస్ ఎలక్ట్రికల్),అనికేత్ సింగ్ (డిడిఏంఎస్ మెకానికల్), సుధీర్ కుమార్ బొల్ల (డిడిఏంఎస్ మెకానికల్)లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఆరు పురుష జట్లు, రెండు మహిళా జట్ల కు పోటీలు నిర్వహించారు. ఫస్ట్ ఎయిడ్, డ్రిల్ అండ్ పరేడ్, రెస్క్యూ రిలే ఈవెంట్, స్టాట్యుటరీ, థియరీ, రెస్క్యూ అండ్ రికవరీ విభాగాలలో పోటీలు నిర్వహించారు.మూసివేసిన జిడికె-7 ఎల్ఈపి గనిలో రెస్క్యూ రికవరీ, రెస్క్యూ స్టేషన్‌లో మిగతా పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమములో డిఎంఎస్ హెచ్ఆర్-2 ఎన్.నాగేశ్వర్ రావు,డా.జార్జ్ జాన్ ఏడిఏంఎస్ (ఓహెచ్), కార్పొరేట్ సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు, రెస్క్యూ జిఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఆర్జీ రీజియన్ సేఫ్టీ జీఎం సుంకరి మధుసూదన్ రావు, ఆర్జీ-2 ఏరియా అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు, ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి.రావు, సిఐంఎఐ జనరల్ సెక్రెటరీ నర్సింహులు, ఐఎన్టియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఆరేపల్లి శ్రీనివాస్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, డిజిఎం (పర్సనల్ & అధికార ప్రతినిధి) అరవింద్ రావు, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, మెడికల్ ఆఫీసర్స్, ఇతర ముఖ్య అధికారులు, రెస్క్యూ సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.






# హైస్సా... వాన"రాజసం"...

- గేదెపై సవారీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గేదెపై సవారి చేస్తూ ఓ వానరం ఇలా తన రాజసాన్ని ప్రదర్శించింది. గేదెపై దర్జాగా కూర్చుని ఇలా నేనూ నీతో వస్తా.. పద ముందుకు.. ఇక మనకు అడ్డెవ్వరూ.. అనేలా విన్యాసం చేస్తూ.. కనిపించింది.. కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారంలో అటు వైపు వెళ్తున్న చూపరులను ఎంతో ఆశ్చర్యానికి గురి చేసింది.

# పారిశుద్ధ కార్మికుడి కుటుంబానికి అండగా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న ఆరేపల్లి చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, సిబ్బంది అండగా నిలిచారు. బుధవారం మృతి చెందిన కార్మికుడి కుటుంబ సభ్యులను పరామర్శించి కార్మికుడి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయం తరపున సేకరించిన 20వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు కమీషనర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ మనోహార్,వార్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్, కుమార్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

**సూర్య-పెద్దపల్లి రూరల్**




రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి, విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తాను చదువుకున్న అప్పన్నపేట పాఠశాల ఈ స్థాయికి తెచ్చిందని గుర్తు చేశారు. చదువుకున్న రోజుల్లో జరిగిన సంఘటనలను మననం చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగు పరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారు అనేక మంది ఉన్నత స్థానాలకు ఎదిగారని, విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యారంగం పటిష్టానికి పని చేస్తానన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికై మొదటిసారి తాను చదువుకున్న పాఠశాలకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ కొమురయ్య ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

# యూరియా కోసం రైతులు పడిగాపులు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్, ర్యాకల్ దేవుపల్లి, రాములపల్లి గ్రామాల రైతులు బుధవారం యూరియా కోసం నిరీక్షించారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు సరైన సమయంలో వేసేందుకు యూరియా అందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సరిపడా యూరియాను అందించనప్పటికీ వాటిని తీసుకున్న రైతులు మరోసారి వచ్చి రాని వారికి ఇబ్బందులు కలిపిస్తున్నారు.కొన్ని గ్రామాలకు యూరియా లారీ లోడు వస్తుందని సమాచారం తెలియగానే ఉదయం నుంచి క్యూ లైన్‌లో నిలబడితే ఒక్క యూరియా బస్తా మాత్రమే అందుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం 225 యూరియా బస్తాలు రాగా 250కి పైగా రైతులు రాములపల్లి ప్రాథమిక పాఠశాల వద్దబారులు తీరి ఉన్నారు. ఈ బస్తాలను పంపిణీ చేసి మిగిలిన రైతులకు టోకెన్‌లను ఇచ్చారు. రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వం యూరియా కొరతను తీర్చాలని రైతులు కోరుతున్నారు.

# క్వాలిటీ జీఎంకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ రీజియన్ జనరల్ మేనేజర్ క్వాలిటీగా బాధ్యతలు స్వీకరించిన సుజోయ్ ముజుందార్ రామగుండం-2 రెస్క్యూ స్టేషన్‌ను సందర్శించారు. వారిని రెస్క్యూ జనరల్ మేనేజర్ కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆర్జీ రీజియన్ సేఫ్టీ జీఎం సుంకరి మధుసూదన్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలపైన మాట్లాడారు. ఈ కార్యక్రమములో ఆర్జీ-2 ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎస్.సంతోష్ కుమార్, ఆర్జీ-1 ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సాయి ప్రసాద్, ఆర్జీ-2 ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భానుప్రసాద్, క్వాలిటీ డిజిఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంకీర్తనకు ఎల్ ఓ సి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

- కృతజ్ఞతలు తెలిపిన గ్రామ మాజీ సర్పంచ్ దేవేందర్ రావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన కాంటాల సంకీర్తనకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంగళవారం రూ 2 లక్షల 50 వేల ఎల్ఓసి చెక్కు అందజేయగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ పొన్నమనేని దేవేందర్ రావు ఎమ్మెల్యే విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. సంకీర్తన గత కొన్ని రోజుల నుండి అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. సంకీర్తన కుటుంబ సభ్యుల, గ్రామ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ నాయకుల అభ్యర్థన మేరకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి 2 లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి చెక్కును మంగళవారం హైదరాబాదులోని సెక్రటేరియట్‌లో సంకీర్తన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే విజయ రమణారావు అందజేశారు.ఈ సందర్భంగా గత నెల ఆగస్టు 28న 2 లక్షల 50 వేల రూపాయల చెక్కును, ప్రస్తుతం మంగళవారం మరో 2 లక్షల 50వేల రూపాయల చెక్కును మొత్తము ఇప్పటివరకు 5 లక్షల రూపాయల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు గ్రామ సర్పంచ్ పొన్నమనేని దేవేందర్ రావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్.జి.ఎఫ్ జిల్లాస్థాయి క్రీడలకు నోబెల్ హై స్కూల్ విద్యార్థిని ఎంపిక

**సూర్య-పెద్దపల్లి రూరల్**




పెద్దపల్లి ఎస్.జి.ఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలలో నోబెల్ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని రిషిక శ్రీ కబడ్డీలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపిక అయింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మోహన్ రాజా విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రణీత, వ్యాయామ ఉపాధ్యాయుడు సురేష్ ఉన్నారు.

# పాఠశాలకు వాటర్ ప్యూరి ఫైడ్ అందజేత

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం లోని ధూళికట్ట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని అదే గ్రామానికి చెందిన బుద్దినేని సత్యనారాయణరావు బుధవారం 21,000 విలువగల వాటర్ ప్యూరిఫైడ్ మిషన్‌ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు తన వంతు బాధ్యతగా చేయూతనియ్యడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దూళికట్ట పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు. పాఠశాలకు వాటర్ ప్యూరిఫైడ్ అందించడంపై ప్రధానోపాధ్యాయులు సదయ్య ఉపాధ్యాయులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆత్మహత్యల నిరోధకంపై వర్క్ షాప్

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రపంచ ఆత్మహత్యల నిరోధక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ప్రభుత్వ సాధారణ వైద్యశాలలోని మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో సిరిసిల్లలోని నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ఆత్మహత్యల నిరోధం కోసం వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మెంటల్ హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ,డాక్టర్ బి.ప్రవీణ్ కుమార్,సైకాలజిస్ట్ కనుకుంట్ల పున్నంచందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెంజింగ్ ది నరేటివ్ ఆన్ సూసైడ్ అనే థీమ్ ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ప్రకటించి సమాజంలో ఆత్మహత్యలపై మాట్లాడడాన్ని, వీటి పట్ల వ్యక్తుల్లో ఉన్న కలంక భావనను, స్టిగ్మాను పోడగొట్టి,స్వేచ్ఛగా అందరు వీటిపై మాట్లాడడం ద్వారా ఆత్మహత్యల నివారణను ప్రోత్సహించడం కోసం అవగాహన కార్యక్రమాలను ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా ఏర్పాటు చేయాలని పిలుపు నివ్వడం జరిగిందని తెలిపారు. ఆత్మహత్యల నివారణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా యువతలో మానసిక ఒత్తిడి రోజు రోజుకు పెరిగి ఆత్మహత్యల పెరుగుతున్నాయని అన్నారు. మానసిక ఒత్తిడి నుండి బయటపడే మార్గాలను నర్సింగ్ కళాశాల విద్యార్థులు స్కిట్‌ను ప్రదర్శించినారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సి.అనురాధ, లెక్చరర్స్ సుజాత, స్వప్న, అరుణ, అరుణ కుమారి, గ్లోరి, సంధ్యారాణి,హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అల్వాల ఈశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సిరిసిల్లలో ప్రభుత్వ,పలు పార్టీల నేతలు ఐలమ్మకు ఘన నివాళులర్పించారు. చిట్యాల ఐలమ్మ వర్ధంతి వేడు కలను సిరిసిల్ల పట్టణం రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఐలమ్మ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. నివాళులర్పించిన వారిలో రజక రాష్ట్ర అధ్యక్షులు అక్కరాజు శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,పెద్దూరు తిరుపతి,జిల్లా యూత్ అధ్యక్షులు వాద్నాల విక్రం,పట్టణ యువ అధ్యక్షులు బండి మల్లేశం,రజక సంఘం పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శిగా సభ్య లు ఎగమంటి ఎల్లారెడ్డి, మల్లార అరుణ్ కుమార్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ,గురజాల శ్రీధర్, శ్రీరాముల రమేష్ చంద్ర,దాసరి రూప మిట్టపల్లి రాజమౌళి,బెజిగం సురేష్,బింగి సంపత్,కోల శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ వీర నారీ చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా,చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,నాయకులు లింగాల భూపతి, పెద్దూరి తిరుపతి,సుద్దాల శ్రీనివాస్,ఆరేపల్లి బాలు,మైనార్టీ నాయకులు హమీద్,ఎగుర్ల ప్రశాంత్,కిషన్,చెన్న ప్రశాంత్, బండి పరుశు రాం తదితరులు పాల్గొన్నారు.

## గోపాలరావుపేటలో ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**- ఘనంగా రజక సంఘం ఆధ్వర్యంలో...**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో బుధవారం రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు పైండ్ల హనుమంతు సంఘం నాయకులు లింగంపల్లి అంజయ్య పైండ్ల తిరుపతి పున్న కనకయ్య పైండ్ల శ్రీనివాస్ పైండ్ల మధు పైండ్ల రామచంద్రం పైండ్ల మల్లేశం పైండ్ల చంద్రయ్య జగిత్యాల జిల్లా రజక సంఘం నాయకులు లింగంపల్లి రాజేశం కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 14న మాదిగల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య సిరిసిల్ల టౌన్**



మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 14 ఆదివారం రోజున సిరిసిల్లలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్ తెలిపారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హలో మాదిగ చలో సిరిసిల్ల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలిచిన మాదిగలకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు మొనటి ఎన్నికల్లో మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఏడుగురు ఎమ్మెల్యేలను సన్మానిస్తున్నట్టు తెలిపారు. మాదిగ మాదిగ ఉపకులాల సాధకపబాదకాలను వివరించేందుకు, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈనెల 14 ఆదివారం రోజున మధ్యాహ్నా 12 గంటలకు కే కన్వెన్షన్ లో మాదిగల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, ముందుగా అంబేద్కర్ చౌరస్తా నుండి భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షులు కత్తెర దేవదాస్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు,సెస్ డైరెక్టర్ కొట్టేపెల్లి సుధాకర్,ప్రభాకర్,గొల్లపల్లి పరశురాము లు,నేదురు లక్ష్మణ్,నక్క నరసయ్య,ఎరుపుల దేవయ్య,వంతడుపుల రాము,గడ్డం కిరణ్,జింక శ్రీధర్, గుడిసె మనోజ్,కుమార్,గుండేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమంలో భాగంగా రెండో రోజు కూడా విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అంతేకాకుండా ఆరోగ్యానికి వరకు పలు సూచనలు సలహాలు అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ పి లహరిక, డాక్టర్ పి పావని, ఫార్మసిస్ట్ ఎండి గౌస్, ఏఎన్ఎం ఎస్.సౌజన్య, ఆశా కార్యకర్త సరితతో పాటు, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని రజక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘ సభ్యులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. అనంతరం ఐలమ్మ చేసిన తిరుగుబాటును గుర్తుచేసుకున్నారు. భూస్వాములు,పెత్తందార్లకు ఆమె సింహ స్వప్నమని,దున్నేవాడికే భూమి కావాలని, వెట్టిచాకిరి నుంచి పేదలకు విముక్తి కల్పించాలని నినదించిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ వర్ధంతి

**సూర్య తంగళ్లపల్లి**



బస్వాపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన రజక సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు అక్క రాజు శ్రీనివాస్. ఈ కార్యక్రమం లో రజక సంఘం అధ్యక్షులు బూరుగు పల్లి బాలయ్య,పూర్మాణి లక్ష్మారెడ్డి, గో డిసెల ఎల్లయ్య,కర్నె బాలయ్య,మోతే మహేష్, గొడిసెల తిరుపతి, పంచాయతి సెక్రటరీ వేణు, సజ్జన ప్రశాంత్, రజక సంఘం సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ జోనల్ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**సూర్య ఎలిగేడు**

మండలంలోని దూళికట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటు ఆటల పోటీల తో కూడా ప్రతిభ కనబరిచారని ఉన్నత పాఠశాల హెచ్ ఎం బిజిలి సదయ్య తెలిపారు. ఈ నెల 8,9 తేదీలలో సుల్తానాబాద్ లో పాఠశాల క్రీడా సమాఖ్య (SGFI) ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ లెవల్ లో జరిగిన ఆటలపోటీలలో ZPHS ధూళికట్ట పాఠశాల విద్యార్థులైన 10వ తరగతి విద్యార్థిని భూసారపు వైష్ణవి అండర్ 17 విభాగంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు,అండర్ 14 విభాగంలో కోయడ హాసిక 8వ తరగతి విద్యార్థిని కబడ్డీలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 17 విభాగంలో భూసారపు చైతన్య 10వ తరగతి విద్యార్థిని ఖో ఖో క్రీడలో జిల్లా స్థాయి కి ఎంపిక కావడం జరిగింది. అండర్ 14 బాలుర విభాగంలో జె. నాగచైతన్య 9వ తరగతి విద్యార్థి వాలీబాల్ క్రీడలో జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. మరియు కబడ్డీ క్రీడలో అండర్ 14 బాలుర విభాగంలో ఎస్. సిద్ధార్థ 8వ తరగతి విద్యార్థి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభకు కారణమైన వి. శ్రీకాంత్ ఫిజికల్ డైరెక్టర్‌ను, విద్యార్థులను పాఠశాల హెచ్ ఎం బిజిలి సదయ్య, ఉపాధ్యాయ బృందం పలువురు గ్రామస్థులు అభినందించారు.

## శ్రీవాణి కళాశాల ప్రిన్సిపాల్ కమలాకర్ కు ఘన సన్మానం

**సూర్య- సుల్తానాబాద్**



జాతీయ ఉపా ధ్యాయ దినోత్సవ పురస్కరించుకుని గురుస్ స్టూడెం ట్స్, పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యం లో ఉత్తమ ఉపాధ్యాయుడుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్న శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ ను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందిస్తూ పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలసాని శ్రీనివాస్, గణేష్, రహీం, లక్ష్మణ్, మసూద్ అలీ, దాసరి సత్యనారాయణ, రాంమో హన్, సతీష్‌లతో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళి

**సూర్య మల్లాపూర్**

తెలంగాణ వీర నారి చాకలిఐలమ్మ 40వ వర్ధంతిని మండలంలోని రేగుంట గ్రామంలో రజక సంఘం ఆద్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. భూ పోరాటం ద్వారా భూస్వాములను ఎదిరించి లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన వీర నారి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామపంచాయతి కార్యదర్శి వినిత, రజక సంఘం అధ్యక్షులు పిప్పెర రమేష్, గంగాధర్, దేవరాజం, శేఖర్, తిరుపతి, వినోద్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.



### ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో

# ఘనంగా "న్యూట్రీషన్ వారోత్సవాల వేడుకలు"

**- ముఖ్య అతిథిగా రెనే గ్రూప్స్ ఆఫ్ హెూస్పిటల్స్ కన్సల్టెంట్ డైటీషియన్ డాక్టర్ బుర్ర స్ఫూర్తి**

**సూర్య కరీంనగర్**

బుధవారం రోజు స్థానిక ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ పోషకాహార వారోత్సవ వేడుకలను "ఆల్ఫోర్స్ న్యూట్రిషన్ నోవా 2025" పేరిట ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి అధ్యక్ష త వహించగా, రెనే గ్రూప్స్ ఆఫ్ హెూస్పిటల్స్ కన్సల్టెంట్ డైటీషియన్ డాక్టర్ బుర్ర స్ఫూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యకమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుర్ర స్ఫూర్తి మాట్లాడుతూ... మనం తినే ఆహారం పైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుం దని, మనం తీసుకునే ఆహారంలో కార్బోహై డ్రేట్స్, ప్రోటీన్స్, ఫైబర్, సూక్ష్మ పోషకాలు అన్నీ ఉండేలా చూసుకోవాలని, వివిధ రకాల ఇన్ఫె



క్షన్లు, రోగాలను తరిమికొట్టేందుకు, రోగనిరోధక వ్యవస్థ, ప్రోటీన్లు, లిపిడ్లు, కార్బోహైడ్రేట్లు, ఖనిజాలు, ఫైబర్స్, విటమిన్‌లపై ఆధారపడి ఉంటుందని, ఇవి శరీరానికి పుష్కలంగా అంది తేనే, రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాం డెంట్ వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 7వ తేది వరకు జాతీయ పోషకాహార వారోత్స వాలను, దేశ ప్రజలలో పోషకాహారం, ఆరోగ్యక రమైన ఆహారపు అలవాట్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించేందుకు పాటించాల్సిన విషయాలను నేర్పించేందుకు విద్యార్థినుల ద్వారా వివిధ ప్రదర్శనా కార్యక్రమా లను, అవగాహన శిక్షణ తరగతులను నిర్వహిం చామని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు వేడుకలలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి, ముఖ్య అతిథి డైటీషియన్ డా.బి స్ఫూర్తి లతో పాటు ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్, న్యూట్రిషన్ అధ్యాపకులు, విద్యార్థి నులు పాల్గొన్నారు.

# పీజీ ఎంట్రన్స్-2025లో బోటనీ విద్యార్థుల ఘనవిజయం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లోని శ్రీ రాజ రాజేశ్వర ప్రభుత్వం ఆర్ట్స్ అండ్ సైన్స్ ఆటోనమస్ కళాశాల బోటనీ విభాగం విద్యార్థులు తాజాగా విడుదలైన పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్-2025లో విశిష్టమైన ర్యాంకులు సాధించి కళాశాలకు గౌరవం తీసుకు వచ్చారు.అభ్యర్థుల ర్యాంకులు ఈ విధంగా ఉన్నా యి. అనుపురం శివ ప్రసాద్-13వ ర్యాంకు,జాడి లక్ష్మి-47వ ర్యాంకు,పెసరి అజయ్-107వ ర్యాంకు, అబ్బా ఇంద్రూజ-125వ ర్యాంకు,పల్లవి పరుమాల-306వ ర్యాంకు,ఎలుక కోమలత-




793వ ర్యాంకు,బద్రా అఖిల-813వ ర్యాంకు, కుషణపల్లి అంజలి-819వ ర్యాంకు, మంత్రి భవాని-1115వ ర్యాంకు సాధించారు.ఈ విజయవంతమైన ఫలితాల సందర్భంగా బోటనీ విభాగాధిపతి డా. తిరుకోవెల శ్రీనివాస్ విద్యా ర్థులను అభినందించి సన్మానించారు. ఈ కార్య క్రమంలో విభాగ ఉపాధ్యాయులు డా. రాధాకృష్ణ, పదాల తిరుపతి, డా.ఎం.డి. తాహెర్ హుస్సేన్, కలాజ్యోతి డా.బుంగా తిరుపతి,స్వరూప రాణి, తజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. వృక్ష శాస్త్ర విభాగాధిపతి తి రుకోవెల శ్రీనివాస్ మాట్లాడుతూ "విద్యార్థుల కృషి, క్రమశిక్షణ మరియు గురువుల మార్గదర్శకతతోనే ఈ విజయాలు సాధ్యమ య్యాయి. ఈ ఫలితాలు మా కళాశాల ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్తాయి అన్నారు. కార్య క్రమంలో బోటనీ విభాగం విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు.

### 69వ ఎస్.జి.ఎఫ్.ఐ. కరీంనగర్ అర్బన్

# జిల్లా స్థాయి క్రీడా పోటీలకు అద్విత విద్యార్థుల ఎంపిక

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లోని అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన 69వ ఎస్.జి.ఎఫ్.ఐ. కరీంనగర్ అర్బన్ జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారు.ఖో-ఖో (అండర్ 14 గర్ల్స్) - 1వ స్థానం, బంగారు పతకం: చైత్ర (గ్రేడ్ 8), సుభిక్ష (గ్రేడ్ 8)...ఖో-ఖో (అండర్ 14 బాయ్స్) - 1వ స్థానం, బంగారు పతకం: ఆదర్శ్ (గ్రేడ్ 7)... కబడ్డీ (అండర్ 14 గర్ల్స్) - 1వ స్థానం, బంగారు పతకం: ఆకాంక్ష (గ్రేడ్ 7)...షాట్‌పుట్ (అండర్ 14 గర్ల్స్) - 1వ స్థానం, బంగారు పతకం: సహస్ర (గ్రేడ్ 7), శ్రేయ (గ్రేడ్ 8)...షాట్‌పుట్ (అండర్ 17 బాయ్స్) - 3వ



స్థానం, కాంస్య పతకం: యశస్విన్ (గ్రేడ్ 9)లలో పతకాలు సాధించారు.ఈ విజయానికి మార్గద ర్శకులైన మా క్రీడా ఉపాధ్యాయులు మహిపాల్, వినయ్, రాకేష్, మహేష్ ల అద్భుతమైన శిక్షణ కు పాఠశాల యాజమాన్యం వారిని అభినందిం చింది. ఈ సందర్భంగా చైర్మన్ కొమరయ్య సౌగాని విద్యార్థులను అభినందిస్తూ, క్రీడలు సహనం, నాయకత్వం వంటి విలువలను అలవర్చుతాయని అన్నారు. డైరెక్టర్ అనుదీప్ సౌగాని విద్యార్థుల కృషిని ప్రశంసించి, పాఠ శాలలో క్రీడా అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రిన్సిపాల్ మాధురి శ్వేత విద్యార్థుల పట్టుదలతో పాటు కోచ్‌లు, తల్లిదండ్రులు, విద్యార్థుల అద్భుతమైన సహకారాన్ని కొనియాడారు. వైస్ ప్రిన్సిపల్ కూడా జట్లను అభినందించి, అదే తపనతో జిల్లా స్థాయి పోటీలలో రాణించాలని ప్రోత్సహించారు. అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు విద్యతో పాటు సహ విద్యా రంగాల్లోనూ సమగ్ర అభివృద్ధి కల్పించేందుకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పాఠశాల ప్రతినిధులు తెలిపారు.

## ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎ.నిర్మల ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్వాగతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంటర్ విద్యాధికారి వి. గంగాధర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ వి. సత్య వర్ధన్ రావు హజరై విద్యార్థుల మంచి నడవడి, ఉన్నత లక్ష్యాలు ఏర్పర చుకొని ఉన్నత చదువులు చదవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్ర మంలో కనకయ్య, డాక్టర్ జి. వెంకటరాజిరెడ్డి, కృష్ణవేణి, నిత్య, శ్రీనివాస్, ధన్ రాజ్, రాధాకృష్ణ, హేమలత మరియు బల్బీర్ సింగ్, కిరణ్ కుమార్‌లు పాల్గొన్నారు.

## సంపత్ రెడ్డికి కాళోజీ పురస్కారం

**సూర్య, వీణవంక**



తెలుగు భాషాభి వృద్ధికి విశిష్ట సేవలందిస్తున్నం దుకు వీణవంక ఉన్నత పాఠశాల లో స్కూల్ అసి స్టెంట్ (తెలుగు) గా పని చేస్తున్న పెద్ది సంపత్ రెడ్డికి కాళోజీ పురస్కారం లభించింది. తెలంగాణ భాషా దినోత్సవంను పురస్కరించుకొని కరీంనగర్ లోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డిని ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, వీణవంక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

## మోడల్ స్కూల్‌లో చిన్నారుల నృత్య ప్రదర్శన

**సూర్య తిమ్మాపూర్**



తెలంగాణ భాష దినోత్సవం సందర్భం గా తిమ్మాపూర్ మోడల్ స్కూల్‌లో చిన్నారులు నృత్య ప్రదర్శనలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఎడ్ల మనస్వి ని, ఎడ్ల వేధస్విని, దురుసెటి సహస్ర ఆహ్లాదకరమైన నృత్యాలు ప్రదర్శించగా, చూసిన టీచర్లు, విద్యార్థులు తన్మయత్వంలోకి వెళ్లారు. చిన్నారులను అభి నందనలతో ముంచెత్తారు.

## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన బ్రాహ్మణ సంఘం నాయకులు

**సూర్య, హుజూరాబాద్**



విదేశీ విద్య కోసం విదేశీ విద్య చదువులకై వెళ్లిన పేద బ్రాహ్మణ విద్యార్థులకు ప్రయోజనం కోసం బ్రాహ్మణ పరిషత్తుకు నిధులు విడుదల చేసినందుకు మంత్రి శ్రీధర్ బాబును బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు ఘనంగా సత్కరించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పేద బ్రాహ్మణులు విదేశీ విద్య కోసం దరఖాస్తు చేసుకున్న వారికి బ్రాహ్మణ పరిషత్ ద్వారా అందించే డబ్బుల కోసం మంత్రి శ్రీధర్ బాబు 25 కోట్లు మంజూరు చేయడం సంతోషదాయకం అన్నారు. 2023 నుండి వారికి నిధులు రాక పేద బ్రాహ్మణులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి చదువు కోసం ఖర్చు చేసిన డబ్బులకు వడ్డీలు కట్టలేక తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా నిధులు మంజూరు చేయించారని అన్నారు. నిధుల విడుదలలో సహాయపడిన అధికారులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బ్రాహ్మణ సేవా సంఘ నాయ కులు వింజమూరి సుధాకర్, సీతారామయ్య, విష్ణుదాసు గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవోకు సన్మానం

**- "ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం"**

**సూర్య రామడుగు**



రామడుగు ఎంఈవో రంగ నాథ శర్మ ఇటీవల మండల ఎంఈఓగా బాధ్య తలు చేపట్టారు. కాగా బుధవా రం రామడుగు మండలంలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ ఎంఈఓ రంగనాథ శర్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. గోపాల్రావుపేట హెచ్ఎంగా, ఎంఈవోగా బాధ్యతలు నిర్వర్తించిన అంబటి వేణుకుమార్ ఆగస్టులో ఉద్యోగ విరమణ పొందగా రుద్రారం హైస్కూల్ హెచ్ఎం రంగనాథశర్మకు అదనపు బాధ్యత లు ఇచ్చారు. నూతన ఎంఈవోగా విధుల్లో చేరిన రంగనాథశర్మను ట్రస్మా మండల అధ్యక్షుడు విన్నర్స్ స్కూల్ కరస్పాండెంట్ పంజాల జగన్మోహన్ గౌడ్, సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ రాజశేఖర్, బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్,కిరణ్, ప్రగతి, హైస్కూల్ డైరెక్టర్స్ మునీందర్, శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## బిగ్ డిబేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సూర్య కరీంనగర్ టౌన్**




సెప్టెంబర్ 15న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే బిగ్ డిబేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జార్జిరెడ్డి PDSU పిలుపునిచ్చింది.కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్ మాట్లాడుతూ నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న దాదాపు 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కాలేజీలు సర్టిఫికెట్లను ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న పరిస్థితి నెలకొంది. వెంటనే ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నవీన్, రాము, కిరణ్, విష్ణు, శివ, రాకేష్, రామకృష్ణ, సందీప్, శ్రీమాన్ పాల్గొన్నారు.

# గర్శకుర్తి పవర్ లూమ్స్‌పై విజిలెన్స్ దాడులు

## - స్తంభించిన వస్త్రోత్పత్తి - ఆందోళనలో నేత కార్మికులు

**సూర్య గంగాధర**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని పవర్ లూమ్స్ పై బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఏడి అనిత ఆధ్వర్యంలో చెన్నైకి చెందిన చేనేత జౌళి శాఖ విజిలెన్స్ అధికారులు దాడులు చేసినట్లు చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. పవర్ లూమ్స్ పై కలర్ చీరలు నడవద్ద ంటూ పాత జీవోలతో చేనేత జౌళి శాఖ విజిలెన్స్ అధికారులు పలు సాంచలపై నడుస్తున్న కలర్ చీరలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన మిట్టపెల్లి వెంకటేశ్ నేత కార్మికుడి సాంచలపై విజిలెన్స్ అధికారులు దాడులు చేసి కేసు నమోదు చేశారన్నారు. . గ్రామంలోని వీధి వీధిన విజిలెన్స్ అధికారులు తిరుగుతూ సాంచల ను పరిశీలిస్తూ నేతకార్మికులను బెంబేలెత్తించా రన్నారు. రెక్కాడితేనే డొక్కానిండని దయనీయ స్థితిలో ఉన్న పవర్ లూమ్స్ వస్త్రోత్పత్తి వ్యాపా రులు, కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం స్వశక్తి మహిళా చీరలను పవర్ లూమ్స్ కు ఆర్డర్లు కల్పించిందని. దీంతో ఉపాధి కలుగుతుందని ధీమాగా ఉన్న గ్రామంలోని నేతకార్మికుల పవర్ లూమ్స్ పై ఒక్కసారిగా



విజిలెన్స్ అధికారులు దాడులకు దిగడంతో పవర్ లూమ్స్ ఖారా?నాలకు తాళాలు వేసి పనులు నిలిపామన్నారు. చూస్తూ కలర్ చీరలు నడిపే సాంచలను గుర్తించి కేసులు పెట్టారని కార్మికులు ఆవేదన చెందారు. పనులు లేక అల్లాడుతున్న తమ కుటుంబాలపై విజిలెన్స్ అధికారులు అక్కను కేసులు పెడుతున్నారని నేతకార్మికులు ఆరోపించారు. గత రెండు రోజుల నుండి స్వశక్తి మహిళా చీరలను సాంచలపైకి ఎక్కిస్తూ కార్మి కులు పనుల్లో నిమగ్నం కాగా, ఇదే సమయంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేపట్టడం కార్మికులను కలవరపరిచి ందన్నారు. ప్రభుత్వం కల్పించిన స్వశక్తి మహిళా చీరల ఆర్డర్లకు ముందు సాంచలపై పనులు లేక పలువురు వస్త్ర ఉత్పత్తి వ్యాపారులు, ఆసాములు కలరు చీరలను ఉత్పత్తి చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. దీన్ని సాకు గా తీసుకొని చేనేత జౌళిశాఖ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పవర్ లూమ్స్ పై దాడులు చేస్తూ కేసులు నమోదు చేయడం వల్ల వస్త్రోత్పత్తి వ్యాపారులు, ఆసాములు, కార్మికులు పనులు లేక పస్తులు ఉండే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతి యేటా చెన్నైకి చెందిన చేనేత జౌళి శాఖ విజిలెన్స్ అధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులకు తెగబడుతూ భయాందోళనకు గురి చేస్తున్నారని పవర్ లూమ్స్ వ్యాపారులు, కార్మికులు ఆవేదన చెందుతున్నారు. సాంచలు నడిస్తేనే పొట్ట గడిచే పరిస్థితిలో ఉన్న పవర్ లూమ్స్ వ్యాపారులు, కార్మికులు కలర్ చీరలు, టవల్స్ ఉత్పత్తి చేస్తూ జీవనోపాధి పొందుతున్నారన్నారు. కలర్ చీరలు, టవల్స్ ఉత్పత్తి చేయడమే నేరంగా పరిగణిస్తూ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు పవర్ లూమ్స్ పై దాడులకు తెగబడడం తమ ఉపాధిని దెబ్బతీస్తుందని వస్త్ర ఉత్పత్తి వ్యాపారులు, కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జ్యోతిబా పూలే కూడలి సుందరీకరణకు శంఖుస్థాపన

## - సుడా నిధులు 15 లక్షలతో పనులు ప్రారంభించిన సుడా చైర్మన్

**08 సూర్య కరీంనగర్**

శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ప్రవేశం ముందు గల జ్యోతిబా పూలే కూడలి సుందరీకం ణకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,సుడా వైస్ చైర్మన్,మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పదిహేను లక్షలు సుడా నిధులతో సుందరీకరణ పనులు ఈ రోజు ప్రారంభించామని అన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీధర్ బాబు మంత్రిగా పూలే విగ్రహం ఏర్పాటుకు మంజూరు ఇచ్చారని విగ్రహం చుట్టూ సుందరీకరణ చేసి గౌరవించుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. కూడలి సుందరీకరణకు స్థానిక



నాయకులు పూలే అభిమానులు ఎప్పటినుండో అడుగుచున్నారని అంతేకా కుండా శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ద్వారం ముందు ఉందని అందుకే ఇచ్చిన హామీ మేరకు సుడా నిధులతో సుందరీకరణ పనులు చేపట్టామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దన్న సింగ్,



గుండాటి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక నాయకులు ఎండి చాంద్,మల్లికార్జున్, వరాల నర్సింగం అస్థాపురం తిరుమల,ఊరడి లత, సుతారి లచ్చన్న,నాగి అశోక్,స్వప్న,శ్రీధర్ రెడ్డి,కిరణ్ రెడ్డి, పెరుక రాజేందర్,వెంకన్న,బూర్గుపల్లి రవీందర్,పిట్టల నర్సయ్య,పిఎల్ నర్సయ్య పాల్గొన్నారు.

# వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



వైద్య చికిత్స కోసం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో అందజేశారు. బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన ఎదురుగట్ల నాగరాజు ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లగా, అక్కడ బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం రావడంతో స్వదేశానికి తీసుకువచ్చారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఆయన వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం చేయాల్సిందిగా ఆయన భార్య లావణ్య జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను వేడుకుంది. స్పందించిన జిల్లా కలెక్టర్ వైద్య చికిత్స నిమిత్తం 35 వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును నాగరాజు భార్య లావణ్య కు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందజేశారు. తన భర్త వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కు లావణ్య కృతజ్ఞతలు తెలిపింది.

# యూరియా కోసం బారులు తీరిన రైతులు

**సూర్య వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని పిఏసిఎస్ సొసైటి వద్ద యూరియా వచ్చిందనే సమాచారంతో మండల కేంద్రంలోని నూతన సహకార సంఘం వద్ద బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుండి రైతులు ఆఫీస్ వద్ద కు చేరుకొని ఆధార్ కార్డులు క్యూ లైన్ లో పెట్టి అధికారుల కోసం వేచి చూడటం జరిగింది. ఈ విషయం పై అధికారులను వివరణ కోరగా వచ్చిన 420 యూరియా బస్తాలను నర్సింగాపూర్, వీణవంక, రామకృష్ణా పూర్, కనపర్తి, బ్రహ్మణపల్లి, పోతిరెడ్డిపల్లి, మల్లన్న పల్లి, వల్భాపూర్ గ్రామాలకు సరి చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. క్యూ లైన్‌లో ఉన్న వారికి ఒక్కో ఆధార్ కార్డు పై ఒక్కో యూరియా బస్తా ఇస్తామని తెలిపారు. రైతులు కార్యాలయం వద్ద క్యూలైన్ లో గందరగోళం ఏర్పడడంతో పోలీసులు చేరుకున్నారు.



# జగిత్యాలలో దెబ్బతిన్న తెలంగాణ తల్లి విగ్రహం

## - మరమ్మతు చేయించిన కోరుట్ల ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం ఇటీవల దెబ్బతిన్న విషయం తెలిసిన వెంటనే కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్పందించారు. ప్రజల భావోద్వేగాలకు ప్రతీకగా నిలిచే తెలంగాణ తల్లి విగ్రహం దెబ్బతిన్నట్లు ఉండకూడదన్న ఆలోచనతో ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వెంటనే మరమ్మతులు చేయించేలా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం విగ్రహం మరల ప్రజలు దర్శించుకునేలా అందుబాటు లో ఉంచబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ తల్లి ప్రతిమ మన గౌరవానికి, మన ఆత్మగౌరవానికి ప్రతీక. ఇది మన చరిత్రకు, మన ఆవిర్భావానికి గుర్తు. ఎక్కడైనా ఇలాంటి విగ్రహాలు దెబ్బతిన్నా తక్షణమే మరమ్మతులు చేయించడం ప్రజా ప్రతినిధులే కాక, ప్రతి ఒక్కరి బాధ్యత. మన సంస్కృతి, మన స్ఫూర్తిని కాపాడుకోవడం మనందరి ధర్మం అని అన్నారు. ప్రజల నుండి వచ్చిన సూచనలు, అభిప్రాయాలను గమనిస్తూ తక్షణ చర్యలు తీసుకోవడం, ప్రజలతో అనుబంధం కొనసాగించడం తన కర్తవ్యం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాలతో మెట్‌పల్లి బి ఆర్ ఎస్ నాయకుడు మోరపు తేజ పనులను పరిశీలించారు.

# మల్యాలలో అర్ధరాత్రి వింత జంతువు ప్రత్యక్షం..

## - చిరుత అని ప్రచారం...హైనా అని తేల్చిన ఫారెస్ట్ అధికారులు...

## - "హైనా" ప్రత్యక్షంతో "హైరానా" పడ్డ ప్రజలు

**సూర్య మల్యాల**



మల్యాల మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం అర్ధరాత్రి హైనా అనే జంతువు కుక్కపై దాడి చేసి హతమార్చింది. ఏదో వింత జంతువు లాగా ఉందని వ్యవసాయం మార్కెట్లో పనిచేసే హమాలి కూలీలు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫారెస్ట్ అధికారులు వచ్చి ఆనవాళ్లు సేకరించి హైనా అని గుర్తించారు. వ్యవసాయ మార్కెట్లో సిసి ఫుటేజ్ ఉన్నప్పటికీ అవి పని చేయకపోవడంతో చిరుత పులి సంచరిస్తుందని హమాలీలు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ భయపడిపోయారు.. కానీ ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలానికివచ్చి క్షుణ్ణంగా ఆనవాళ్లు పరిశీలించి హైనా అనే జంతువు అని తేల్చారు...





# ఆస్తి పన్నుల వసూళ్లలో వేగం తీసుకురావాలి

## - కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ మున్సిపల్ కళాభారతిలో రెవెన్యూ విభాగంతో జరిగిన సమీక్షా సమావేశంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆస్తి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. కమర్షియల్ భవనాలపై సరైన పన్నులు విధించడం, విలీన గ్రామాల హౌజ్ నెంబర్లను ఆన్‌లైన్‌లోకి తేవడం, ఖాళీ స్థలాలు, కూల్చివేసిన ఇళ్ల నెంబర్లను తొలగించడం, ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్ షాపుల అద్దెలు వసూలు చేయాలని సూచించారు.వార్డు ఆఫీసర్లు సమర్థవంతంగా విధులు నిర్వర్తించి, పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని ఆయన స్పష్టం చేశారు.

# అధికారంలో ఉన్న పార్టీలు ధర్నాలు చేయడం సిగ్గుచేటు.

## - యూరియా ఇచ్చే దమ్ము లేక విమర్శలు ఎందుకు. - అక్రమ కేసులకు భయపడే ప్రసక్తి లేదు.

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ నాయకులు జెండాలు పట్టుకొని రోడ్డెక్కి ధర్నాలు చేయడం సిగ్గుచేటని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత రెండు నెలలుగా రైతంగం యూరియా సమస్యపై కొట్టుమిట్టాడుతుంటే రైతుల సమస్యను పరిష్కరించాల్సింది పోయి రైతులను పట్టించుకోకుండా రోడ్డెక్కి ధర్నాలు చేయడం హాస్యాస్పదం,సిగ్గుమాలిన పని అన్నారు.420హామీలను ఇచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, మతవిద్వేషాలను నింపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి రైతులను పట్టించుకోకుండా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రాష్ట్ర రైతాంగాన్ని పక్కదోవ పట్టిస్తున్నారని మండి



పడ్డారు.పదేఎండ్లలో ఏ ఒక్కరోజు యూరియా కొరత లేకుండా రైతులను ఆదుకున్న దేవుడు కేసీఆర్ అని చెప్పారు.యూరియాను పెద్ద మొత్తంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పిన, రాష్ట్ర ప్రభుత్వం యూరియాను ఎక్కడికి తరలిస్తుందని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు.వెంటనే రైతులకు కావాల్సినంత యూరియాను దిగుమతి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టే సమయం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. నిత్యం బీసీల జపం చేస్తున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అగ్రవర్ణాలకు చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తో కక్షపూరితంగా బీసీ బిడ్డపై కేసు పెట్టించారని ఆరోపించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని రైతులు యూరియా లేక ఇబ్బందులు పడుతుంటే చూస్తూ ఊరుకోబోమని,రైతుల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. నెలలు గడుస్తున్న రైతన్నలు పండించిన సన్న వడ్లకు బోనస్ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.యూరియా కోసం పడిగాపులు కాస్తూ రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాత్రం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. బిజెపి,కాంగ్రెస్ పార్టీలు కలిసి రాష్ట్ర రైతులను మోసం చేస్తున్నారని, ప్రజలు అన్ని గమనిస్తు న్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై స్పందించే బాధ్యత ప్రజలు తమకు ప్రతిపక్షంలో ఇచ్చారని, తప్పకుండాఎక్కడైనా ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరం శివప్రసాద్, మాజీ ఎంపీటీసీ కత్తుల రమేష్ యాదవ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సర్వర్ పాషా, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ మహిళల వీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ మహిళల వీరత్వానికి, పోరాట పటిమకు చాకలి ఐలమ్మ ప్రతీక అని, ఆమె వారసత్వాన్ని నేటి తరం కొనసాగించాలని పలువురు వక్తలు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో జమ్మికుంట రోడ్‌లో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని గురించి పలువురు వివరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే%శీ%సారపు సమ్మయ్య, మాజీ ఎంపిటిసిల ఫోరం నాయకులు, రజక సంఘ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయికృష్ణ, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, సుంకరి రాజమౌళి, నల్ల సుమన్, ముక్క రమేష్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకుడు వేల్పుల ప్రభాకర్, కొండ్రు నరేష్, నల్ల సదానందం, తెలంగాణ రామ్ రెడ్డి, బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్, బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, పంజాల తిరుపతి గౌడ్, వేముల యాదగిరి, సబ్బని శివాజీ, భాస్కర్, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, సబ్బని రవీందర్, ప్రతాప రాజు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని పట్టించుకోని కుమారులకు కౌన్సిలింగ్

**సూర్య, ఇల్లందకుంట**



తల్లిని పట్టించుకోని కుమారు లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సంఘ టన బుధవారం భోగంపాడు గ్రామంలో చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే ఇల్లంద˘కుంట మండల పరిధిలోని భోగంపాడు గ్రామానికి చెందిన కల్లెం అమృతమ్మ (భర్త చిన్న రాజిరెడ్డి) దాదాపు 10 సంవత్సరాల క్రితం మరణించగా, తన ఇద్దరు కొడుకులు కల్లెం తిరుపతిరెడ్డి, కల్లెం శ్రీనివాసరెడ్డి నుండి ఎలాంటి ఆదరణ పొందక, ఎడ్ల దొడ్డిలో జీవనం కొనసాగిస్తు న్నారు. ఈ నేపథ్యంలో అమృతమ్మ గతంలో ఆర్డీవోకి ఫిర్యాదు చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో, ఆర్ఐ నాగరాజు, పోలీస్ కానిస్టేబుల్ రాజేష్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సూపర్వైజర్ జ్యోతి, సఖి కౌన్సిలర్ పద్మావతి, డి హెచ్ డబ్ల్యు జెండర్ స్పెషలిస్ట్ కవితలు భోగంపాడు గ్రామానికి వెళ్లి అమృతమ్మ నివసిస్తున్న గుడిసెను సందర్శించారు. తదుపరి అధికార బృందం ఆమె కుమారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ ఘటన పట్ల అధికారులు పూర్తి నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. మహిళా సంక్షేమ విభాగం అమృతమ్మకి సహాయం చేయడానికి తగిన చర్యలు చేపట్టనున్నాన్నట్లు తెలిపారు.



## ప్రజలలో ఉండి పనిచేసే ప్రజల మనిషిపై రాజకీయాలు పనికిరావు

**సూర్య, మేడిపల్లి/ భీమారం**



ప్రజల మనిషిగా నియోజకవర్గంలో నిరంతరం ప్రజల బాగోగులకై తపించే మా వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై మంగళవారం రోజు బురదజల్లే రాజకీయాలు మాట్లాడిన బీ ఆర్ ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని బుధవారం రోజు భీమారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి అన్నారు. జర్మనీకే పరిమితమై 10 సంవత్సరాలు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా సేవలందించిన చెన్నమనేని రమేష్ బాబు నియోజకవర్గానికి చేసినదేమీలేదనే విషయం ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. యూరియా విషయం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయమని కేంద్రాన్ని నిందించకుండా మా ప్రభుత్వాన్ని విమర్శించడం తగదని అన్నారు.బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలో ఏ ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డులు మంజూరు, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు, వంటి ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజలకు దగ్గరయ్యామని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ని ప్రజలందరికీ తెలుసు ఆది శ్రీనివాస్ సత్తా ఏమిటో, ఇచ్చిన హామీలన్నీ పూర్తి అయ్యేవరకు విశ్రమించని నాయకుడు ఆది శ్రీనివాస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్ యాదవ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ శివాజీ వాడకు చెందిన మోటాకాడి రాజారామ్ కూతురి భర్త నటరాజ్ గత 15రోజుల క్రితం సిరిసిల్లలో బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించాడు. కాగా విషయం తెలుసుకున్న శివాజీ రైతు యువజన, సంఘమిత్ర సభ్యులు నటరాజ్ ది బీద కుటుంబం కావడంతో తలా కొంత చందా రూపకంగా జమ చేయగా మొత్తం 66,500/- (అరవై ఆరు వేల ఐదు వందలు) రూపాయలను నటరాజ్ జోష్ణ ల కూతురు సుహాసిని పేరు మీద రాయికల్ సొసైటీ బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి,ఆ యొక్క బాండ్ ను బాధిత కుటుంబ పిల్లలకు అందించారు.ఈ కార్యక్రమంలో శివాజీ రైతు యువజన,సంఘమిత్ర సంఘం అధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి,జిల్లాల సుధాకర్ రెడ్డి మరియు 4వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి,సభ్యులు పాతూరి సురేష్ రెడ్డి,పాలడుగు అనిల్ రెడ్డి,కొయ్యడి మనోజ్ రెడ్డి,బేతి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి బాలికల ఎస్జీఎఫ్ క్రీడల ఎంపిక పోటీలు ప్రారంభం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల స్థాయి బాలికల ఎస్జిఎఫ్ క్రీడల ఎంపిక పోటీలను జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ చొప్పదండి ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజు రెడ్డి ప్రారంభించారు. బాలికలకు కబడ్డీ, కోకో,వాలీబాల్ అండర్/17, ఉండర్/14 విభాగంలో ఎంపిక పోటీలు జరిగాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ వేణుగోపాల్ మాట్లాడుతూ ఎస్ జి ఎఫ్ క్రీడల యొక్క ప్రాముఖ్యత వివరిస్తూ విద్యా ఉపాధి రంగంలో క్రీడలకు రిజర్వేషన్ సౌకర్యం ఉన్నదని తెలిపారు. పాఠశాల హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలో పాల్గొనడం వల్ల ఉద్యోగ, ఉపాధి రంగములో రిజర్వేషన్ సౌకర్యం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. వైద్యుల రాజిరెడ్డి,ఎస్జీఎఫ్ మండల అధ్యక్షులు ఎం ఈ ఓ పి.మోహన్ కబడ్డీ క్రీడలను ప్రారంభించారు.మండల ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కే.కృష్ణ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుండి సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. అని మండల స్థాయి క్రీడ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు జిల్లాస్థాయి క్రీడలలో పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎం చంద్రశేఖర్, బి రాజగోపాల చారి ,ఆర్ రాజ్ కుమార్, బి రాజ్ కుమార్ ,ఈ స్నేహలత, స్వప్న ,ఆస్మా, సతీష్, మహేష్, శ్రీకాంత్ , నాగమణి పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు అన్ని రంగాల్లో బలోపేతం కావాలి

### - రాష్ట్ర ఉపాధ్యక్షులు అమర్ బాబు

**సూర్య, చొప్పదండి**



మున్నూరు కాపులు అన్ని రంగాలలో బలోపేతం కావాల ని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు అన్నారు. చొప్పదండి మండలంలో బుధవారం అమర్ బాబు పటేల్ ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్నూరు కాపు కుల బాంధవులు భారీగా పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. రాజకీయ రంగం తో పాటు సామజికంగా రాణించా లని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో చొప్పదండి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మహేందర్ పటేల్,చొప్పదండి మండల్ ఇన్చార్జ్ మడ్లపల్లి శ్రీనివాస్ పటేల్, రామడుగు మండల ప్రెసిడెంట్ పూదరి తిరుపతి, దామర సంతోష్ పటేల్, ముప్పిడి సునీల్ కుమార్, కొట్టె అశోక్, తోట కోటేష్, ఆకుల సురేష్, ఆవుల రమేష్, సత్తు తిరుపతి,సత్తు శ్రీను, పట్టణ అధ్యక్షుడు కొట్టె చంద్రయ్య, గాండ్ల లక్ష్మణ్, వరల తిరుపతి, మరిమడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముజాహిద్ హుస్సేన్‌కు ముస్లిం నాయకుల సన్మానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ జామ మజీద్, ఈద్గా మేనేజ్ మెంట్ కమిటి అధ్యక్షుడు ముజాహిద్ హుస్సేన్ మక్కాను దర్శించుకునేందుకు వెళ్తున్న సందర్భంగా ఆయనను హుజురాబాద్ లో బుధవారం ముస్లిం సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్కా కు వెళ్లడం ముస్లింలకు పవిత్రమైన కార్యమని అన్నారు. దేవుని కటాక్షం ఉండడం ముజాహిద్ అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘ నాయకులు మహమ్మద్ అంజదుల్లా ఖాన్, ఎండి. హర్షద్, షఫీ, సల్మాన్, మున్వార్, సుబేర్, షారుఖ్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆటల పోటీలు

**సూర్య, బీర్పూర్**



బీర్పూర్ మండల ఎస్ జి ఎఫ్ 2 వ రోజు అథ్లెటిక్స్ రన్స్ త్రోస్ జంప్స్ నిర్వహించడం జరిగింది. ఛైర్మెన్ ఎంఇఓ నాగభూషణం, శ్రీనివాస్ రెడ్డి, సత్యరాజ్ , కన్వీనర్ లక్ష్మణ్, పిడి మంజులధరణి, పిడిలు మహేందర్, మహేశ్, మనోహర్, జీవన్, సుప్రియ, ఉపాధ్యాయులు మూర్తి, లక్ష్మీ నరసయ్య, వేణు, మధుసూదన్, చుక్కయ్య రాజశేఖర్ చెంద్రశేఖర్ హరీష్ పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ

## - జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య అన్నారు. రామగిరి మండల కేంద్రం పన్నూరు చౌరస్తాలో రజక సంఘం ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ కి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త, రామగిరి మండల రజక సంఘం గౌరవ అధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని, ఐలమ్మ స్ఫూర్తితో అణగారిన వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పి మరింత ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా రజక సంఘం యువజన విభాగం అధ్యక్షుడు బండి రంజిత్, రామగిరి మండలం రజక సంఘం అధ్యక్షుడు ధర్ముల రాజయ్య, పెద్దపల్లి జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, సెక్రటరీ కొత్తపల్లి రాయమల్లు, సెంటినరీ కాలనీ రజక సంఘం అధ్యక్షుడు పున్నం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి బండి మొండయ్య , సంఘం సభ్యులు చెలికట్ల మల్లేష్, బండి ఆనంద్, కొల్లూరి రాములు, జంగాపెల్లి రవి, ధర్ముల శ్రీనివాస్, మాదాసి కనకయ్య, జాలిగాపు ప్రదీప్ , మిట్టపల్లి లింగయ్య రజక యువజన సంఘం నాయకులు మైలారం శ్రీనివాస్, శ్రీకాంత్, మరియు చిప్ప రాకేష్, రవి, సురేష్ , మాదాసి శ్రీనివాస్ మూడు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కమాన్ పూర్ లో...

కమాన్ పూర్ మండల కేంద్రం లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రజక బిడ్డ, కమాన్ పూర్ ఏఎంసి చైర్మన్ వైనాల రాజు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమం లో రజక సంఘం అధ్యక్షులు జంగపల్లి వెంకటేశం, ఉపాధ్యక్షులు. జంగపల్లి ఎల్లయ్య, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

# 'ఖని' లో నేడు వాహనాల దారి మళ్లింపు

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలోని జిఎం కాలనీ కార్యాలయం సమీపంలోని సింగరేణి బి-గెస్ట్ హౌస్ చౌరస్తా వద్ద గల ఫోర్ లైన్ రాజీవ్ రహదారిపై ఉన్న హై టెన్షన్ విద్యుత్ వైర్ల తొలగింపు ప్రక్రియలో భాగంగా ఆ రహదారి గుండా వెళ్లే వాహనాలను గురువారం దారి మళ్లించడం జరుగుతుందని రామగుండం ట్రాఫిక్ సీఐ బి.రాజేశ్వర్ రావు తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల సమయం నుండి మధ్యాహ్నం వరకు గోదావరిఖని పట్టణంలోని మున్సిపల్ టీ జంక్షన్ నుండి మంచిర్యాలకు వెళ్లే భారీ వాహనాలు దారి మళ్లించడం జరుగుతుందని చెప్పారు. మంచిర్యాల నుండి వచ్చే ఆర్టీసీ బస్సు లు గంగానగర్ లోని మిలీనియం క్వార్టర్స్ సమీపం నుండి ఫ్లైఓవర్ చౌరస్తా మీదుగా పట్టణంలోని ప్రధాన చౌరస్తా నుండి మున్సిపల్ టీ జంక్షన్ మీదుగా బస్టాండ్ కు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. లారీలు భారీ వాహనాలు దొంగ నగర్ లోని ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింది నుంచి ఓసిపి-4 పోయే దారి నుండి ఎన్టీపీసీ మేడిపల్లి చౌరస్తా మీదుగా రాజీవ్ రహదారికి చేరుకోవడం జరుగుతుంది చెప్పారు. కరీంనగర్ నుండి మంచిర్యాలకు వెళ్లే ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్ వెహికల్స్ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు నుంచి గంగానగర్ ఫ్లైఓవర్ మీదుగా మంచిర్యాల కు వెళ్లేందుకు దారి మళ్లించడం జరిగిందని తెలిపారు. ఇట్టి విషయాన్ని వాహనదారులు, ప్రజలు గమనించి ప్రజలు తమకు సహకరించాలని సీఐ కోరారు.

# సొంత ఇంటి పథకం కొరకు నిర్వహించే అభిప్రాయాన్ని బలపరచాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికుల కోసం సిఐటియు యూనియన్ సొంత ఇంటి పథకం కొరకు కృషి చేస్తుందని, ఈ అభిప్రాయాన్ని కార్మికు లందరు బలపర్చాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపు నిచ్చారు. అడ్రియాల గని లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు వివిధ పథకాల ద్వారా సొంత ఇంటిని ఇప్పిస్తుంటే.. సంపద సృష్టికర్తలైన సింగరేణి కార్మికులకు ప్రభుత్వం సొంత ఇల్లు ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు. ప్రతి ఒక్క సింగరేణి కార్మికుడికి దిగిపోయే లోపు తప్పకుండా సొంత ఇల్లు ఉండాలని, దాని కొరకు యాజమాన్యం వెంటనే కమిటీ వేసి దాన్ని అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క కార్మికులు ఈ నెల 11, 12వ తేదీలలో సిఐటియు ఆధ్వర్యంలో జరగనున్న సొంత ఇంటి పథకం ఒపీనియన్ పోల్ లో పాల్గొని తమ అభిప్రాయాన్ని తెలియ జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, ఎద్దు కుమార్, రమణ రెడ్డి, వేణుగోపాల్, ఫిట్ సెక్రటరీ దేవర రవికుమార్,సదానందం,వెంకటేష్, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన బీసీ నాయకులు

**సూర్య, కరీంనగర్**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ కు బీసీ సంఘం ఆధ్వర్యంలో పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం బీసీ మహిళా అయిన ఐలమ్మ పోరాటం వెలకట్ట లేనిదని అన్నారు.సరైన అక్షరాస్యత లేని సమయంలో కూడా ఒక మహిళా నైజాం సైన్యానికి భయపడకుండా వీరోచితంగా పోరాటం చేసిందని తెలిపారు. ఈ నాటి యువతి యువకులు ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో ఆమె విగ్రహం ఏర్పాటు కోసం ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ఆధ్వర్యంలో రాచర్ల కుమార్, రవీందర్, రమేష్, అనిల్, సునీల్, సారయ్య, తిరుపతి, గణేష్, సదానందంతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ పనులను పర్యవేక్షించిన ఎన్పీడీసీఎల్ డైరెక్టర్

**సూర్య, కరీంనగర్ టౌన్**

కరీంనగర్ టౌన్ డివిజన్లోని జ్యోతిబా పూలే గ్రౌండ్లో నిర్మిస్తున్న ఇండోర్ సబ్ స్టేషన్ పనులను బుధవారం పర్యవేక్షించిన ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ప్రాజెక్ట్ వి మోహన్ రావు, చీఫ్ ఇంజనీర్ ప్రాజెక్ట్ తిరుమల రావు పనులను త్వరగా పూర్తిచేయాలని తెలిపినారు. ఈ సబ్ స్టేషన్ వలన నాలుగు సబ్ స్టేషన్ లకు ప్రత్యామ్నాయ విద్యుత్తు సరఫరా ఇవ్వడానికి చాలా ఉపయోగపడుతుందని అలాగే లోడు రిలీఫ్ ఉంటుందని తద్వారా అంతరాయాలు లేని నిరంతర విద్యుత్తు ఇవ్వడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీరు మేక రమేష్ బాబు, డిఈ జంపాల రాజం ఎడిఈ కన్స్ట్రక్షన్ నాయిని అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.





# మా మంచి టీచరమ్మ... అరుణ కుమారి

**సూర్య జూలపల్లి**



అక్షర జ్ఞానాన్ని పంచడంలోనే కాదు, సేవ తాత్పరతను విధిగా కొనసాగిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు నీరుకుల్ల అరుణకుమారి ఉపాధ్యాయులు అంటే విద్యార్థులకు జ్ఞానాన్ని పంచడమే కాదు,విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవడం పాఠశాల విధులకు సమయానికి హాజరవడం కాదు, తన పరిధిని మించి బడి అభివృద్ధికి పాటుపడటం ఉద్యోగం అంటే ఓ బాధ్యతే కాదు. సమాజానికి, అభాగ్యులకు చేతనైన సాయం చేయడం పై ఆలోచన లను ఆచరణలో పెట్టడం వల్లే ఆమెకు జిల్లాస్థాయిస్థాయి బెస్ట్ టీచర్ అవార్డు లభించింది. ఆమె చేసే ప్రతిపనిలో అమ్మలాగే కరుణ చూపిస్తు టారు. ఆమె నీరుకుల్ల అరుణ కుమారి జూలపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆమె భర్త చామనపల్లి రమేష్ కరీంనగర్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఆయన కూడా సమాజానికి సేవ చేయడంలో ముందుండే వ్యక్తి ఇంకేముంది భార్యాభర్తలది ఒకే గుణం కావడంవల్ల భార్య పనిచేసే పాఠశాల విద్యార్థుల అవసరాలను తెలుసుకొని క్రీడల్లో రాణించడానికి అవసరమైన క్రీడ దుస్తులు,బెల్టులు, బూట్లు అందించాలని నిర్ణయించుకుని బుధవారం పాఠశాలకు చేరుకుని మండల విద్యాధికారిణి సరస్వతి చేతుల మీదుగా అందించి ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిణి మాట్లాడుతూ జిల్లా బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న సందర్భంగా విద్యార్థులకు పదివేల రూపాయల విలువగల క్రీడా దుస్తులు, బూట్లు, బెల్టులు అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి దంపతులను అభినందించి వీరిలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాతలు చేయూత అందించాలని విద్యార్థులు ఏకాగ్రతతో చదువుతూ క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎస్. తిరుమల,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 12న వృత్తి విద్య కోర్సుల పరీక్షల నిర్వహణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పోతన కాలనీలో నిర్వహించినటు వంటి టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ ట్రైనింగ్ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయ్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన 8 ఇంక్లైన్ కాలనీలోని సెక్టార్-3 సింగరేణి హైస్కూల్ నందు పరీక్షలు నిర్వహించనున్నట్లు డీజీఎం (పర్సనల్ %ఐ% అధికార ప్రతినిధి) పి.అరవింద్ రావు ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. శిక్షణ పొందిన మహిళలు తప్పకుండా ఈ పరీక్షలకు హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి మాత్రమే శిక్షణ ధ్రువీకరణ పత్రాలు అందజేయనున్నట్లు వారు తెలిపారు. కావున సకాలంలో పరీక్షలకు హాజరు కాగలరని వారు తెలిపారు.

# బీహార్‌లో AIKMKS జాతీయ మహాసభలు

## - తెలంగాణ నుంచి ప్రతినిధుల పయనం

**సూర్య గన్నేరువరం**



ఆల్ ఇండియా ఖేత్ మజ్దూర్ కిసాన్ సభ (AIKMKS) ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్రం సాసారం లో సెప్టెంబర్ 10, 11, 12 తేదీలలో జాతీయ మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభలలో భాగంగా ఎర్రజెండాల ఊరేగింపుతో పాటు డప్పు, కోలాటం, ప్రజాకళారూపాలు ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ నుంచి రాష్ట్ర ప్రతినిధులు, జిల్లా నాయకులు మహాసభలకు బయలుదేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి భామండ్ల రవీందర్, రాష్ట్ర నాయకులు కత్తుల మారుతి, సోమిశెట్టి దశరథం, మోడం మల్లేష్, ఈర్ల పైడి, శ్రీలత, సంగీత, ఆనంద్, కుమార్, అశోక్, గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ

## - మండల రజక సంఘం అధ్యక్షులు లోకుర్తి దేవయ్య

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజాక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి దానివల్ల అర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శి ంచిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని మండల రజక సంఘం అధ్యక్షులు లోకుర్తి దేవయ్య అన్నారు. బుధవారం రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి



వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియడారు. ఆమె పోరాటాలు, చరిత్ర ప్రతి గడపకూ చేరాలన్నారు. దుక్కి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూస్వాములకు, రజాకార్ల అఘాయిత్యాలకు, ఆగడాలకు ఎదురు నిలిచిందన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం, మహిళా అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షులు లోకుర్తి దేవయ్య, ఉపాధ్యక్షులు పొన్నం హనుమాన్లు, ప్రధాన కార్యదర్శి చింతలతానం శ్రీనివాస్, మండల రజక యూత్ ప్రెసిడెంట్ పొన్నం దేవరాజు, నాయకులు సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, బూత శ్రీనివాస్, పని శివరామకృష్ణ, కాజిబాబు, శంకరయ్య, రాకేష్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్యపడవద్దు అందరికీ యూరియా అందుతుంది

### - ఎడిఏ సునీత

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మండలంలోని మన గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు గుండా సునీత సందర్శించి యూరియా అమ్మకాల సరళని సమీక్షించడం జరిగింది. యూరియా బస్తాలను దశలవారీగా మండలంలోని సొసైటీలకు అందించడం జరుగుతుంది రైతులు అధైర్యపడవద్దు అని కోరారు. మన గ్రోమోర్ ఎరువుల దుకాణం లో వేచి ఉన్న రైతులకు యూరియా అధిక మోతాదులో వాడడం వల్ల వచ్చే దుష్పరిణామాలను వివరిస్తూ నానో యూరియా వైపు మొగ్గు చూపాలని కోరడమైనది. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ వ్యవసాయ విస్తారని అధికారి రాజేష్ అచ్చుత్ పాల్గొన్నారు.



## దశకర్మలో ప్రముఖుల హాజరు

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండల కేంద్రంలో బుర్ర అనిల్ భార్య కీర్తి శేషులు బుర్ర పద్మ దిశ దశకర్మ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిర్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు గుడెల్లి ఆంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షులు నాలపట్ల శంకర్ గౌడ్, సుధాగోని మహేందర్ గౌడ్, సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మల్లేశం గౌడ్, గుండరాజ్ గౌడ్, సుధాగోని కనుకయ్య గౌడ్, రవి గౌడ్ తదితరులు హాజరయ్యారు.

## అవుట్‌స్టాండింగ్ ఎడ్యుకేషనల్ అడ్మినిస్ట్రేటర్ అవార్డు అందుకున్న డా. వి. నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డికి ఇండియన్ స్కూల్ అవార్డ్స్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్తంగా "అవుట్‌స్టాండింగ్ ఎడ్యుకేషనల్ అడ్మినిస్ట్రేటర్" అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్-టెక్నో పాఠశాలలో ఘన సన్మానం నిర్వహించారు. 35 ఏళ్లుగా నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్, సివిల్ సర్వీసులు వంటి అగ్ర విద్యాసంస్థలు, రంగాలలో రాణించేలా తయారు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. డా. నరేందర్ రెడ్డి గారిని జిల్లాలోని పలు విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.



## ఎంపీడీవో కార్యాల యంలో తుది ఓటర్ జాబితా ప్రదర్శన.

**సూర్య సారంగపూర్**



రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన తుది ఓటరు జాబితాను బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చౌడారపు గంగాధర్ ప్రదర్శించారు. మండలంలో 18 గ్రామాలకు గాను 7 ఎంపీటీసీ స్థానాలు , ఒక జడ్పిటిసి స్థానానికి తుది ఓటర్ జాబితాను ప్రదర్శించినట్లు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు . మండలంలోని ఆయా గ్రామాల్లో 9776 మంది పురుషులు ఉండగా, 10690 మంది మహిళలు ఉన్నట్లు ఆయన వివరించారు. ఈ కార్య్ర కమంలో ఎంపీ ఓ సర్వ శ్రేష్ట, మండల పర్యవేక్షకులు కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో వీధి వ్యాపారులకు వెండింగ్ జోన్లు

### - ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు

### - కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వెండింగ్ కమిటీ సమావేశంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వీధి వ్యాపారులను గుర్తించిన వెండింగ్ జోన్లలోనే వ్యాపారం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రెడ్ జోన్లలో వ్యాపారం నిషేధం, అంబర్ జోన్లలో నిర్ణీత సమయాల్లో మాత్రమే వ్యాపారం, గ్రీన్ జోన్లలో స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. వీధి వ్యాపారులకు జీవన బీమా సౌకర్యంపై అవగాహన కల్పించి, ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఫుట్‌పాత్, రోడ్లపై ఆక్రమణలు జరగకుండా టౌన్ ప్లానింగ్, ట్రాఫిక్ శాఖలు క్రమం తప్పకుండా డ్రైవ్‌లు చేపడతాయని ఆయన అన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**సూర్య- సుల్తానాబాద్**



తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్ లు పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సంద ర్భంగా అన్నయ్య గౌడ్ మాట్లాడుతూభూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు రజక సంఘం నాయకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి లో 54 పోలింగ్ కేంద్రాలు... 32574 ఓట్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండల పరిషత్ కార్యాల యంలో బుధవారం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటరు లిస్ట్ ను పబ్లికేషన్ చేశారు. 54 పోలింగ్ కేంద్రాలు... 32574 ఓట్లు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బద్రి శైలజ రాణి,సూపరిండెంట్ దేవరకొండ ఉమేష్, జూనియర్ అసిస్టెంట్ ఎండి. షరీఫ్, పంచాయతీ కార్యదర్శులు,ఈ-పంచాయతీ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలి

### - డివైఎఫ్ఐ, గిరిజన సంఘం నగర కమిటీలు

**సూర్య కరీంనగర్ టౌన్**




ఈరోజు డివైఎఫ్ఐ గిరిజన సంఘం నగర కమిటీల ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ అధికారి సంగీత గారికి గిరిజన సంఘం నగర అధ్యక్షుడు ఎం ప్రకాష్ డివైఎఫ్ఐ నగర నాయకులు శివ, కృష్ణ గోపీచంద్ ,సాయి కిరణ్, రవికుమార్ లు కలిసి గిరిజన సంక్షేమ అధికారి సంగీత అసిస్టెంట్ సంక్షేమ అధికారి దివాకర్ లకు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం గిరిజన సంఘం నగర అధ్యక్షుడు ఎం ప్రకాష్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శివ,కృష్ణ లు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్లకు సొంత భవనాలు కేటాయించాలని అన్నారు.గత 18 సంవత్సరాలుగా అద్దె భవనాల్లో ఉంటూ సుమారు 500 మంది విద్యార్థులు సరైన సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గిరిజన విద్యార్థులు చదువుకుంటున్నారని వారు అన్నారు.జిల్లా అధికారులు గిరిజన సంక్షేమ హాస్టల్ లను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని వారు అధికారులను డిమాండ్ చేశారు.వెంటనే గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని వారు అధికారులను డిమాండ్ చేశారు..

## ఘనంగా చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ లో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగం ంలో బుధవారం రోజు ప్రతిమ జంక్షన్ లో గల తెలంగాణ ఉద్యమకారురాలు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మహనీయుల జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహిచడం జరుగుతుందని... ఇలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీస్కోని... వారిని స్మరించుకోవాలన్నారు.

## గ్రామాల్లో ఓటరు జాబితా ప్రదర్శన

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం లోని 2వ సాధారణ మండల పరిషత్ / జిల్లా పరిషత్ ఎన్నికలు 2025 నకు సంబంధించిన ఫైనల్ ఓటర్ల జాబితా ఫైనల్ పోలింగ్ కేంద్రాల జాబితా పబ్లికేషన్ చేయడం జరిగినది. మొత్తం ఓటర్లు 17738, పురుషులు 8472స్త్రీలు 9266, మంగెల ఓటర్లు 3373, తాళ్ళ ధర్మారం ఓటర్లు 2717, కోల్వై ఓటర్లు 2600, తుంగురు ఓటర్లు 3416, నరసింహుల పల్లె ఓటర్లు 2303, బీర్పూర్ ఓటర్లు 3329, మొత్తం పోలింగ్ కేంద్రాలు 34, 500 వరకు ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు12, 501 నుండి 700 వరకు ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 22 ఉన్నాయి.

## బిజెపి జిల్లా కార్యదర్శికి పరామర్శ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపెల్లి జిల్లా బిజెపి కార్యదర్శి జంగా చక్రధర్ రెడ్డిని బుధవారం బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పరామర్శించారు. ఇటీవల కంటి శస్త్ర చికిత్స చేసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న జంగా చక్రధర్ రెడ్డి నివాసంలో బుధవారం స్థానిక నాయకులతో కలిసి గుజ్జుల పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి ఆరోగ్యం కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీసా అర్జున్ రావు, పల్లె సదానందం, ఠాకూర్ రామ్ సింగ్, క్రాంతి కుమార్, పర్స సమ్మయ్య, వల్లంపల్లి శ్రీనివాసరావు, ఎండి పహీం,సిలారపు ఓదెలు, శ్రీనివాస్ గౌడ్, బెజ్జంకి దిలీప్, ముత్యాల సంతోష్, మోర మనోహర్, జెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి రెస్క్యూ లో... రిస్క్ పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 డివిజన్ 8వ కాలనీ లోని రెస్క్యూ స్టేషన్ లో 54వ జోనల్ స్థాయి రెస్క్యూలో రిస్క్ పోటీలు నిర్వహించారు. ఆరు పురుషుల జట్లు, రెండు మహిళల జట్లు తమ ప్రతిభను కనబరచడానికి ఫస్ట్ ఎయిడ్, డ్రిల్ అండ్ పరేడ్, రెస్క్యూ రిలే ఈవెంట్, స్టాట్యుటరీ, థియరీ, రెస్క్యూ అండ్ రికవరీ విభాగాలలో, మూసివేసిన జిడికె-7 ఎల్ఈపి గనిలో రెస్క్యూ రికవరీ పోటీలలో పాల్గొన్నారు.

- పివీరావు, సూర్య, సెంటినరీ కాలనీ









## శ్రీ సత్యసాయి సేవా సమితి... 2100 మందికి వ్యాసరచన పోటీలు

### -"కృతజ్ఞత - పరిపూర్ణ జీవనమునకు మార్గం" అనే అంశంపై....

**సూర్య, సెంటినరీ కాలనీ**



8వ కాలనీ లోని శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రామగిరి, పాలకుర్తి, కమాన్పూర్, ముత్తారం మండలాల పరిధిలోని ఇంజనీరింగ్ డిగ్రీ, ఇంటర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, అన్ని ప్రైవేట్ స్కూల్ లలోని 8,9,10 తరగతి విద్యార్థులకు "కృతజ్ఞత - పరిపూర్ణ జీవనమునకు మార్గం" అనే అంశంపై, ఇంటర్, డిగ్రీ స్థాయి విద్యార్థులకు "వర్తమానంలో మన నడవడి, మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది" అనే అంశం మీద వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో 19 పాఠశాలలు, 3 జూనియర్ కళాశాలలు, మంథని జేఎన్టీయూ లో సుమారు రెండు వేల ఒక వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో జేఎన్టీయూ కళాశాల, పన్నూరు కస్తూర్బా, గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, దరియాపూర్ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలతో సహా కలవచర్ల, నాగేపల్లి, బేగంపేట, కమాన్పూర్, రొంపికుంట, ఎల్కలపల్లి, నర్సింగాపూర్, చందనాపూర్, కెకె నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, రత్నాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, 8వ కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాల, స్పందన స్కూల్, కృష్ణవేణి స్కూల్, శాంతినికేతన్ పాఠశాల, సెంటినరీ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, వాణి, ప్రగతి పాఠశాల విద్యార్థులు ఇంగ్లీషు లేదా తెలుగు మీడియం లలో వ్యాసరచన చేయగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన మొదటి ముగ్గురు విజేతలకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు, రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి వచ్చిన వారికి స్వర్ణ పతకంతో సత్కరించనున్నట్లు 8వ కాలనీ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నూక రమేష్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర శ్రీ సత్యసాయి సేవా సంస్థ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి ఆదేశాలతో 8వ కాలనీ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీల్లో శ్రీసత్యసాయి సేవాదళ్ సభ్యులు పరిశీలకులుగా వ్యవహరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ డెలివరీలకు ప్రాధాన్యం ఇవ్వాలి

### - డీఎంహెచ్ఓ డా. వెంకటరమణ

**సూర్య కరీంనగర్**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ అధ్యక్షతన ఆశా ఫెసిలిటేటర్స్‌తో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ డెలివరీకి ప్రోత్సహించాలని సూచించారు. సిజేరియన్ వల్ల వచ్చే సమస్యలను కుటుంబాలకు అవగాహన కల్పించాలని, ఆరోగ్య మహిళా క్యాంపుల్లో 100% స్క్రీనింగ్ పూర్తి చేయాలని సూచించారు. 30 ఏళ్లు పైబడినవారికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ మందులు అందజేయాలని, పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పి. హెచ్. సీలలో ఇన్‌పేషెంట్ సదుపాయాలు పెంపు ద్వారా డెలివరీలు అధికం కావచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి డా. సుధా, పిఓ డిటిటి డా. ఉమాశ్రీ, డి ఐ ఓ డా. సాజిద్, పిఓ ఎం హెచ్ ఎన్ డా. సన జవేరియా, ఇతర అధికారులు, ఆశా ఫెసిలిటేటర్స్ పాల్గొన్నారు.

## 12వ తేదీన కలెక్టర్ కార్యాలయంలో మేడిపల్లి భూములపై చర్చలు

**సూర్య, సెంటినరీ కాలనీ 09 :**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధి రామగిరి ఖిల్లా మేడిపల్లి భూసేకరణపై ఈ నెల 12వ తేదీన పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో చర్చలు నిర్వహిస్తున్నట్లు మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ మేరకు రత్నాపూర్ గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో వివరాలతో కూడిన నోటీసు ను అందించారు. మేడిపల్లి శివారు లోని సర్వే నెంబర్ లు 70, 71, 72, 73, 74, 76, 77, 104, 108, 109, 110, 111, 117, 118, 119, 120, 121, 123, 130, 133, 134, 137, 144, 145, 146, 147, 148, 149, 150, 151, 152, 153, 154, 155, 156, 157, 158, 159, 160, 161, 162, 163, 164, 165, 166, 167, 168, 169, 170, 171, 172, 173, 174, 175, 176, 177, 178, 179, 180భూ-చట్టం "ఇండస్ట్రియల్ పార్క్/ ఎంఎస్ఎంఈ పార్క్ స్థాపన" లో ఈ భూములు తీసుకుంటున్నారు. 210 ఎకరాల 27 గుంటల భూమిని అవసర నిమిత్తం 03-02-2025న తెలంగాణ గెజిట్ నం.01/2025 యొక్క పార్ట్-%×% పేజి 1-28 లో ప్రచురించబడిన భూసేకరణ, పునరావాసం, పునరావాసంలో పరిహారం, పారదర్శకత హక్కు (తెలంగాణ సవరణ) చట్టం-2016 (2017 యొక్క చట్టం నం.21) ద్వారా సవరించబడింది. భూసేకరణ, పునరావాసం, పునరావాసంలో న్యాయమైన పరిహారం, పారదర్శకత హక్కు చట్టం, 2013 (2013 యొక్క కేంద్ర చట్టం 30)లోని సెక్షన్-11 కింద నోటిఫికేషన్ ప్రకారం ప్రచురించబడింది. భూమిపై ఆసక్తి ఉన్న వారందరూ స్వయంగా లేదా వారిచే అధికారం పొందిన వ్యక్తి ద్వారా 12-09-2025న సాయంత్రం 04.00 గంటలకు పెద్దపల్లి కలెక్టర్, చర్చల కమిటీ ముందు హాజరు కావాలని, తమ వాదనలను వినిపించాలని ఆయన కోరారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలి

**సూర్య- సుల్తానాబాద్**

న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల మల్కాజ్ గిరి కోర్టు సీనియర్ అడ్వకేట్, మేడ్చల్ బార్ అసోసియేషన్ సభ్యుడు సురేష్ బాబు, ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు ఎండి జహీర్ అలీ లపై దాడులను ఖండిస్తూ నిరసనగా బుధవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై దాడులు ఎక్కువయ్యాయని, తమ విధులలో భాగంగా నోటీసులు ఇచ్చేందుకు వెళ్తున్న న్యాయవాదులపై ప్రత్యర్థులు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. న్యాయవాదులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మిరాజం, పబ్బతి లక్ష్మికాంత రెడ్డి, భూసారపు బాల కిషన్ ప్రసాద్, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్, అవునూరి సత్యనారాయణ లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



## విష జ్వరంతో యువకుడు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన జక్కుల సతీష్(28)అనే యువకుడు బుధవారం మృతి చెందారు. గత వారం రోజుల క్రితం విషజ్వరం సోకింది. కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. గ్రామంలో విషాదం నెలకొంది.

## ప్రతి పల్లెను అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### - కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు..

**సూర్య మెట్‌పల్లి:-**



రాష్ట్రంలోని ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని కోనరావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని, నూతన గ్రామ పంచాయతీ స్థలంను ఆయన బుధవారం పరిశీలించారు. అనంతరం కోనరావుపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబ సభ్యులను, ఇటీవల కాలంలో మరణించిన టువంటి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. పేదల సంక్షేమమామే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ఇళ్ళు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంకు శ్రీకారం చుట్టి నియోజకవర్గంకు 3 వేల 5 వందల ఇళ్లను మంజూరు చేసాడని కొనియాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అక్కడక్కడా ఇళ్ళు ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప పేదాలను పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మారు గంగా రెడ్డి, మారు సాయిరెడ్డి, భూమేష్, గంగారెడ్డి, పరంధామ్ పాల్గొన్నారు

## ఉగ్ర కలకలం.. నిజామాబాద్‌లో అనుమానితుడి అరెస్ట్

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ఉగ్ర కలకలం చోటు చేసుకుంది. ఐసిస్‌తో సంబంధాలున్న అనుమానంతో ఎన్ఐఏ అధికారులు ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. బోధన్ కోర్టులో ప్రవేశపెట్టిన అనంతరం అతడిని పటియాలాకు తరలించారు. ఉగ్రవాద నిరోధక చర్యల్లో భాగంగా ఎన్ఐఏ, ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు జార?ండ్ రాంచీలో అషర్ డానిష్‌ను అరెస్ట్ చేశారు. అతడు ఇచ్చిన సమాచారంతో దేశవ్యాప్తంగా తనిఖీలు చేపట్టి నిజామాబాద్‌లో అనుమానితుడిని పట్టుకున్నారు.

## ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ ఉప రాష్ట్రపతిగా ఎన్నికవడం పట్ల భారత్ సురక్ష సమితి సంబరాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ తరపున పోటీ చేసిన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో బుధవారం తహశీల్ చౌరస్తా వద్ద సంబరాలు నిర్వహించారు. స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు . నాయకులు మాట్లాడుతూ ఇండియా కూటమి పక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్రెడ్డిపై ఆయన ఘన విజయం సాధించారు. రాధాకృష్ణన్ 452 ఓట్లు సాధించగా జస్టిస్ సుదర్శన్రెడ్డి 300 ఓట్లు పొందారు అని అన్నారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన రాధాకృష్ణన్కు అభినందనలు. ప్రజాజీ వితంలో దశబ్దాల గొప్ప అనుభవం, దేశ పురోగతికి గణనీయంగా దోహద పతుంది. విజయవంతమైన, ప్రభావవంతమైన పదవీకాలం కోసం మీకు మా భారత్ సురక్ష సమితి తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కషినాథం ,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్ ,చిట్ల గంగాధర్ ,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి ,గంద్ర ప్రసాద్ రావు ,మ్యన మహేష్ ,వేముల పోచమల్లు ,నరెందుల శ్రీనివాస్,వేముల దేవరజం ,ఎడమల వెంకట్ రెడ్డి ,అనపురం శ్రీధర్ ,గదసు భూమన్న ,బండారి మల్లికార్జున్ ,వీరన్న ,కొత్తకొండ బలాన్న , విటల్ ,సిరిపురం గంగారం పరకుశం నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## కందుగుల లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య, హుజురాబాద్ రూరల్.**

హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో జయన్న పౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరిత తెలిపారు. ఈ సందర్భంగా పలువురికి ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స అవసరమైన వారినీ గుర్తించి హైదరాబాదు శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్స నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు నేత్ర పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు అందించినట్లు వారు తెలిపారు.

# రానున్నది బీఆర్ఎస్... కేసీఆర్ ప్రభుత్వమే...

**- 6 గ్యారంటీలు, 420 హామీలు మోసం చేసింది కాంగ్రెస్**

**- కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ కన్వీనర్ తాటికొండ శంకర్**

సూర్య, సెంటినరీ కాలనీ



మంథని నియోజకవర్గం, కమాన్ పూర్ మండలం అభివృద్ధి బిఆర్ఎస్ కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సారధ్యంలో జరిగిందని కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ కన్వీనర్ తాటికొండ శంకర్ అన్నారు .కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కమాన్ పూర్ ఎక్స్ రోడ్డు నుండి జూలపల్లి ఓసీపీ -1 వరకు డబుల్ రోడ్డు వేసిన చరిత్ర మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అని అన్నారు. జూలపల్లి గ్రామంలో మల్లన్న దేవాలయం రోడ్డు, కమ్యూనిటీ హాల్, పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జూలపల్లి గ్రామంలో ఎంతో మంది పేద వారికి, విద్యార్థులకు సహాయం అందించిన చరిత్ర మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అని అన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ప్రజలే సమాధానం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్, కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మ గాని అనిల్ గౌడ్, కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు మేకల సంపత్ యాదవ్, కొట్టె భూమయ్య, గుర్రం లక్ష్మీ మల్లు, పోలుదాసరి సాయి కుమార్, జూలపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వినోద్ కుమార్, గ్రామ యూత్ అధ్యక్షులు అనవేన దేవేందర్, సీనియర్ నాయకులు అనవేన భూమయ్య, ఆదివారపు స్వామి టెంపుల్ మాజీ డైరెక్టర్ అనవేన కొండయ్య, కొల్లిపాక శంకర్, బిఆర్ఎస్ నాయకులు రాచకొండ రవి, ఆకుల గట్టయ్య, బోయిని బాలకృష్ణ, చొప్పరి భీమరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన ఎన్నారై మోతే రాములు

సూర్య, చందుర్తి



చందుర్తి మండల కేంద్రం లోని స్థానిక గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో చేపడుతున్న మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారంగా మండల కేంద్రానికి చెందిన ఎన్నారై మోతే రాములు 5 లక్షల రూపాయల నగదును ఆలయ నిర్మాణానికి గాను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గౌడ కులస్తులకు బుధవారం రోజున అయన దుబాయ్ ఉండడం వలన అతని చిన్న కుమారుని ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నాయకులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సకాలంలో ప్రతి ఒక్కరూ సహకారాలు అందించడంతో ఆలయ నిర్మాణం త్వరగా పూర్తాయి వచ్చే షష్టి మాసంలో స్వామి వారు కోవెలలో కొలువు దిరుటకు సిద్ధమైంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ నాయకులు అయినా లింగాల మల్లయ్య, పలువురు కలిసి విగ్రహాలకు అయ్యే ఖర్చు బరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. విరాళం ఇచ్చిన మోతె రాములుకు నాయకులతో కలిసి గౌడ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగిల్ విండో చైర్మన్ తిప్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొట్ట ప్రభాకర్,పులి సత్యం,చిలుక పెంటయ్య,లింగాల మల్లయ్య, కత్తి తిరుపతి, పులి నారాయణ, కత్తి తిరు పతి, గుగ్గిల గంగాధర్, కత్తి శంకర్,కుటుంబసభ్యులు,గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి పోటీలు....

సూర్య- సుల్తానాబాద్



గత రెండు రోజులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సుల్తానాబాద్ ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి పోటీలు బుధవారం ముగిసాయి. సుల్తానాబాద్, ఓదెల, జూలపల్లి, ఎలిగేడు మండలాల నుండి 800 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ ఖో ఖో, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించగా గెలుపొందిన క్రీడాకారులకు పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ అక్కపాక సురేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని, సుల్తానాబాద్ మండలానికి పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, గెలుపొందిన క్రీడాకారుల అభినందిస్తూ విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అమీర్ శెట్టి తిరుపతి, శి దాసరి రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్, సంధ్య, శ్రీవాణి, ఆసియా, వెంకటేష్, శ్రీకాంత్, సదానందం, శ్రీనివాస్, సత్యం, ఇక్బాల్, ప్రవీణ్, అజ్జు, సునీత, సరోజ, స్వరూప, వెంకటలక్ష్మి, రాజేందర్, హరికృష్ణ, స్వప్న, ప్రణయ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాటాన్ని రగిల్చిన అగ్ని కణం చాకలి ఐలమ్మ

**- ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు**

**- నివాళులర్పించిన న్యాప్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు**

సూర్య, గంభీరావుపేట



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి గూడెపు రవి సంఘ సభ్యులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాప్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు హాజరయ్యారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించి, మాట్లాడారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రగిల్చిన అగ్ని కణం చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. దున్నేవాడిదే భూమి అని సాగిన నిప్పురవ్వ ఐలమ్మ అని అన్నారు. రైతులను కూలీలను ఏకం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిందని, రజాకారుల ఉద్యమం భూస్వామ్య పెత్తందారుల విధానాలను వ్యతిరేకంగా పోరాటాలు చేసిన ఘనత చాకలి ఐలమ్మ దని, చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నారాయణరావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్ బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ రజక సంఘం పట్టణ అధ్యక్షుడు బాలబుది నర్సింలు నాయకులు గంట అశోక్ లింగం యాదవ్ దండవేణి మీను,గంధ్యాడపు రాజు ఎగదండి స్వామి బండ రమేష్ గూడెపు రవి రాములు లచ్చయ్య రామచంద్రం పరుశరాములు ఆనందం కిషన్ రావర్ల పార్థసారథి శర్మ రాజేందర్ రెడ్డి స్వామి రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## బిఆర్ఎస్ నేతల భూకబ్జా...

**- నిర్వాసితుల కన్నీళ్లు**

**- సర్వే 504లో ప్రభుత్వ భూమిపై అక్రమ కబ్జా ఆరోపణలు**

**- గతంలో కలెక్టర్ కు పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం**

సూర్య,వేములవాడ



వేములవాడ బస్టాండ్ పక్కన ఉన్న సర్వే నంబర్ 504లోని విలువైన ప్రభుత్వ భూమిని బిఆర్ఎస్ నాయకులు అక్రమంగా కబ్జా చేశారని చింతల్ ఠాణ గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేశారు. 2012లో రాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్ కారణంగా భూములు కోల్పోయిన గ్రామస్తులకు పునరావాసం కోసం 104 నివాస స్థలాలు కేటాయించారు. అయితే మిగిలిన ఒక ఎకరం నాలుగు గుంటల భూమిని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ అనుమతి లేకుండా, అధికారులతో కుమ్మక్కై ప్రభావశీలులు కబ్జా చేశారని బాధితులు వాపోతున్నారు. గ్రామస్తులు పలుమార్లు అప్పటి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదులు చేసినా స్పందన రాలేదని తెలిపారు. ప్రస్తుతం కూడా స్థలాలు పొందని మిడ్ మానేరు నిర్వాసిత యువకులకు ఆ భూమిని కేటాయించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి చెందిన భూమిని అక్రమంగా స్వాహా చేసుకున్న నేతలపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి

**- మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్**

సూర్య, గంభీరావుపేట



మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలని మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్ పేర్కొన్నారు. తెలంగాణ మున్నూరు కాపు సంఘం సభ్యత్వం రాజన్న సిరిసిల్ల జిల్లా నియోజకవర్గంలో మొట్ట మొదటిగా 100 సభ్యత్వాలు పూర్తిచేసి సభ్యత్వ రుసుము రూ. 10వేలను రాష్ట్ర కార్యాలయంలో మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ కుటుంబం పురుషోత్తమ రావు కు సురేష్ అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మ, గంభీరావుపేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సిరిపురం రవి, పల్లె శ్రీనివాస్ వేషాల రామచంద్రం కొట్టె వెంకటేష్ కమాటం శ్రీలత శైలజ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

సూర్య, వేములవాడ



తెలంగాణ వీరవనిత “చిట్యాల(చాకలి)ఐలమ్మ వర్ధంతిని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, సెస్ మాజీ డైరెక్టర్ రామతీర్థం రాజు, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గద్దం హన్మాండ్లు, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నీలం శేఖర్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష్, మాజీ సర్పంచ్, మ్యాకల శ్రీనివాస్,కృపాల్,పర్వేజ్, అంజత్ పాషా, అంజయ్య, దేవరాజు, అరుణ్, పోతు అనిల్, పులి రవి, శ్రీనివాస్ రావు, ప్రేమ్ చారీ తదితరులు ఉన్నారు.

## మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల గోడప్రతుల ఆవిష్కరణ

సూర్య, సిరిసిల్ల టౌన్



మహమ్మద్ ప్రవక్త 1500 జన్మదిన వేడుకలను ఈనెల12 శుక్రవారం రోజున సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ,మాజీ అధ్యక్షులు ఎండి సలీం తెలిపారు.సిరిసిల్లలో ఈనెల 12న జరిగే మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన మహమ్మద్ ప్రవక్త 15 వందల జన్మదిన వేడుకలని తెలిపారు.12న ఉదయం పట్టణంలో బైక్ ర్యాలీ,మధ్యాహ్నం రెండు గంటలకు శోభయాత్ర, సాయంత్రం 6 గంటలకు ప్రముఖ తెలుగు ప్రసంగీకులు ముఫ్ద మొయినుద్దీన్చే మహమ్మద్ ప్రవక్త ప్రవచనములు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ,మాజీ అధ్యక్షుడు సలీం, మౌలానా గని,ప్రధాన కార్యదర్శి రఫీ,షాదాబ్, అంజద్,అజ్మత్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

సూర్య, చందుర్తి



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు నాతరి నాగమణి తోటి ఉపాధ్యాయులు వారికి ఘన సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ నాగమణి లాగా సేవకు అంకితమై పిల్లల భవిష్యత్తు తీర్చి దిద్దడం కోసం నిరంతరం శ్రమించినట్లయితే అందరూ ఉత్తమ ఉపాధ్యాయులే అవుతారని వారన్నారు క్రమశిక్షణ పట్టుదల దీక్ష నిరంతర శ్రమ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి ఉండాలని అలాంటి ఉపాధ్యాయులే దేశ భవిష్యత్తును పిల్లల ద్వారా నిర్మించడంలో ముందుంటారని రాకం రవికుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జంగం శ్రీనివాస్ వంగ తిరుపతి, కృష్ణారెడ్డి, కటుకూరి ముఖేష్, కోరెపు శ్రీనివాస్, బానోత్ రాజు, కొత్తపల్లి శ్రీధర్, మాదవి, నవ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.